www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

విజయ దశమి శుభాకాంక్షలు

ANDHRAJYOTHI

శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 282 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | కర్నూలు

Kurnool | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ముగిసిన దరఖాస్తుల ప్రక్రియ

నంద్యాల క్రైం, అక్టోబరు 11 : నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రైవేట్ మద్యం షాపులను ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. నంద్యాల జిల్లాలో 105 మద్యం షాపులకు శుక్రవారం సాయంత్రం 7గంటలలోపు 2,155 దరఖాస్తులు వచ్చినట్లు నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారి నుంచి శుక్రవారం అర్ధరాత్రి 11.59 గంటల వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం 7గంటలలోపు అత్యధికంగా నంద్యాల సర్కిల్ ఎక్సైజ్ పరిధిలో 24 మద్యం షాపులకు అత్యధికంగా 713 మంది టెండర్ దాఖలు చేశారని పేర్కొన్నారు. నందికొట్కూరు సర్కిల్ పరిధిలో 10షాపులకు 181, ఆళ్లగడ్డ సర్కిల్ పరిధిలో 19షాపులకు 325, బనగానపల్లె సర్కిల్ పరిధిలో 12షాపులకు 168, డోన్ సర్కిల్ పరిధిలో 16షాపులకు 370, కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలో 11షాపులకు 150, ఆత్మకూరు సర్కిల్ పరిధిలో 13షాపులకు 248మంది టెండర్లు దాఖలు చేశారని చెప్పారు. 2155 దరఖాస్తులతో దాదాపు రూ.43 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

సిద్ధిదాయినిగా భ్రామరి



సిద్ధిదాయిని అలంకారంలో అమ్మవారు



పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న మంత్రిఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే, కమిషనర్

శ్రీశైలం, అక్టోబరు 11: శ్రీశైలం మహా క్షేత్రంలో నవరాత్రోత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు అమ్మవారు సిద్ధదాయినిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రాతఃకాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు నిర్వహించారు. స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుదాభిషేకం, రుద్రహోమం, రుద్రయాగాంగ జపాలు, రుద్రపారాయణాలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా కుమారి పూజలు జరిపించారు.

స్వామి, అమ్మవార్లకు అశ్వ వాహన సేవ

దసరా ఉత్సవాల్లో భాగంగా తొమిదో రోజు శుక్రవారం అమ్మవారు సిద్ధిదాయిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వర్షం కారణంగా గ్రామోత్సవాన్ని నిలిపేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రదేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీశైల శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి, రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, ఆలయ ఈవో డి. పెద్దిరాజు, ఆలయ అధికారులు, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

పట్టువస్త్రాల సమర్పణ

శ్రీశైలం మహా క్షేత్రంలో జరిగే దసరా మహోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ



అశ్వ వాహనంపై..

నేడు అమ్మవారికి నిజ రూపాలంకరణ, నంది వాహన సేవ

దసరా మహోత్సవాల్లో భాగంగా ఆఖరి రోజు శనివారం విజయదశమిని పురస్కరించుకుని భ్రమరాంబికాదేవి నిజ రూపాలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. స్వామి, అమ్మవార్లకు నంది వాహన సేవ నిర్వహించనున్నారు.

రూ.వెయ్యి కోట్లతో శ్రీశైలం అభివృద్ధి : మంత్రి ఆనం



శ్రీశైలం, అక్టోబరు 11: రూ.వెయ్యి కోట్లతో శ్రీశైలాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. శ్రీశైలం క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారని అన్నారు. శ్రీశైలం క్షేత్రాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని తెలిపారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుధ పూజ

నంద్యాల క్రైం, అక్టోబరు 11 : నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగానాకి చెందిన ఆయుధాగారంలో దుర్గా మాతకు అత్యంత భక్తి శ్రద్ధలతో జిల్లా ప్రజలు, జిల్లా, రాష్ట్ర పోలీసులు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఎస్పీ ప్రత్యేక పూజలు చేశారు. పోలీసులు విధుల్లో వినియోగించే అన్ని రకాల ఆయుధాలకు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలోని వివిధ రకాల వాహనాలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలతోపాటు జిల్లా, రాష్ట్ర పోలీసులకు తమ దైనందిన విధులు, సేవల్లో విజయాలు చేకూరాలని, ఆయురారోగ్యాలతో ప్రజలతో మమేకమై పోలీస్ శాఖ ప్రతిష్ఠ పెంపొందేలా పోలీసు విధులు ఉండాలని ఆకాంక్షించారు. ఆయుధ పూజా కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్.యుగంధర్‌బాబు, నంద్యాల సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్లు, జిల్లా సాయుధ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ఎస్పీ దసరా శుభాకాంక్షలు



జిల్లా ప్రజలకు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరికీ అన్ని రంగాల్లో దుర్గామాత విజయం చేకూర్చాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు, పోలీస్ కుటుంబాల సభ్యులందరూ సుఖశాంతులతో ఆనందంగా దసరా జరుపుకోవాలని అన్నారు.












18 నే విడుదల
విజయదశమి శుభాకాంక్షలతో
A PRAVEEN JETTI Film
కళ్లకాంపౌండ్
-1995-
STORY, SCREENPLAY, DIRECTION
PRAVEEN JETTI
PRODUCERS
Smt HARIKA JETTI, BURRA MALLESH GOUD (BOTTU), Smt PITLA VIJAYA LAKSHMI
DOP ARE SANDEEP MUSIC SAI SRINIVAS EDITING PANDU
DANCE KARIA NANDA, MAHESH FIGHTS VIOLENT VELU
SUCHIN CINEMAS LLP


A FILM BY KALYAN CHAKRAVARTHY
దసరా శుభాకాంక్షలు
FROM TEAM REWIND
IN THEATERS OCTOBER 18
రివైండ్
SCREENPLAY, DIALOGUES, PRODUCER & DIRECTOR KALYAN CHAKRAVARTHY
MUSIC ASHIRVAD DOP SHIVARAM CHARAN ACTION DIRECTOR NATRAJ CHOREOGRAPHY RAJ KRISHNA STORY BHARAT CHOUDARY
LYRICS RAVI VARMA AKULA EDITOR THUSHARA PALA SFX ETHIRAJ FINAL MIX RAMA NAIDU STUDIOS DI RAJU REDDY PRO MADHU


DARK HISTORY LEADS TO DEADLY MYSTERY
OCT 18TH RELEASING IN THEATERS
దసరా శుభాకాంక్షలు
వీక్షణం
THE OBSERVER IS OBSERVED
ADITYA MUSIC


SUBISHI ENTERTAINMENTS
ASIAN SURESH ENTERTAINMENT LLP
దసరా శుభాకాంక్షలు
లగ్గం
THE CRAZIEST WEDDING EVER
WRITTEN & DIRECTED BY RAMESH CHEPPALA
PRODUCED BY VENUGOPAL REDDY
WORLDWIDE RELEASE OCTOBER 25 IN THEATERS
MN BAL REDDY
MANISHARMA
CHARAN ARJUN
BONTHALA NAGESWARA REDDY
KRISHNA ARTS
G. KRISHNNA
SRIDHAR
AJAY SIVA SANKAR
VIVAREDDY POSTERS
ADITYA MUSIC


SMT. CHINTA VARALAXMI PRESENTS
KA PRODUCTIONS
దసరా శుభాకాంక్షలు
SCAN THE QR CODE TO WATCH TEASER
KIRAN ABBAVARAM
క


SVM SRI VEDAKSHARA MOVIES
విజయ దశమి శుభాకాంక్షలు
RANGAPURAM RAGHAVENDRA
MURALI KRISHNA CHINTALAPATI
PRESENTS
COMING SOON
శ్రీ శ్రీ శ్రీ రాజావారు
WRITTEN & DIRECTED BY VEGESNA SATISH
PRODUCED BY CHINTHAPALLI RAMARAO (SE)


దసరా శుభాకాంక్షలు
హంతకుడు
THE DESTROYER
DR. LAKSHMANA RAO DIGGALA, DR. PRAVEEN REDDY


GUNA HANDMADE FILMS
SMT. RAGINI GUNA PRESENTS
EARLY 2025
యుఫోరియా
euphoria
A GUNASEKHAR FILM
SCAN FOR GLIMPSE
దసరా శుభాకాంక్షలు
PRODUCED BY NEELIMA GUNA
KAALA BHAIRAVA PRAVEEN K POTHAN


people MEDIA FACTORY
CHITRALAYAM
DONEPUDI CHAKRAPANI
PRESENTS
మన కుటుంబం మొత్తం 'విశ్వం'
చిత్రం చూస్తూ కడుపుబ్బా నవ్వుతూ సంతోషంగా
"దసరా" పండగ చేసుకుందాం
ALL INDIA RELEASE BY
SRI TIRUMALA TIRUPATI VENKATESWARA FILMS
MACHO STAR GOPICHAND IN
విశ్వం
A SREENU VAITLA FILM
T G VISHWA PRASAD VENU DONEPUDI
VIVEK KUCHIBHOTLA KONDAL JINNA KRITHI PRASAD K.V. GUHAN
CHAITAN BHARADWAJ GOPI MOHAN BHANU - NANDU PRAVEEN VARMA AMAR REDDY KUDUMULA KIRAN KUMAR MANNE
RAVI VERMA KOLLI SUJITH KUMAR ADITYA CHEMBOLU KONGARAPI RAMBABU VAMSI SHEKAR
TIPS TELUGU

సిద్ధిధాత్రి దుర్గగా కామేశ్వరీదేవి

● మహానందిలో రావణ వాహనంపై విహరించిన అమ్మవారు ● అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు




మహానందిలో రావణ వాహనంపై విహరిస్తున్న అమ్మవారు, సిద్ధిధాత్రి దుర్గగా దర్శనమిచ్చిన కామేశ్వరీదేవి



ఓంకారంలో మహిషాసురమర్దినిగా ఉమామహేశ్వరి అమ్మవారు




నంద్యాలలో రాజరాజేశ్వరీదేవి, మహిషాసుర మర్దిని అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవార్లు

మహానంది, అక్టోబరు 11: మహానందిలోని కామేశ్వరీదేవి ఆలయంలో వేదపండితులు నౌడూరి నాగేశ్వశర్మ, అర్చకులు ప్రకాశంశర్మ, పుల్లారి జనార్దన్‌శర్మ వేదమంత్రాలతో కుంకుమార్చన పూజలను జరిపారు. అనంతరం ప్రత్యేక యాగశాల మంటపంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వేదపండితులు, రుత్వికలు ఉదయం నుంచి సహస్ర నామార్చన, వేదపారాయణములు, కలశ పూజలు, చండీహోమాలతో పాటు శ్రీచక్రార్చనలు, సహస్ర నామ కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సాయంత్రం సహస్ర దీపాలం కరణ సేవలను అత్యంత వైభవంగా జరిపారు. సిద్ధిధాత్రి దుర్గ అలంకారంలో అమ్మవారు దర్శనిమిచ్చారు. రావణ వాహనంపై ఆశీనులుజేసి ఆలయ పురవీధుల గుండా గ్రామోత్సవాన్ని వైభవంగా జరిపారు. ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు, ఆలయ ఇన్‌చార్జి పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసులు యాదవ్, శానిటేషన్ ఇన్‌చార్జి పసుపుల సుబ్బారెడ్డితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విజయదశిమి పురస్కరించుకొని ఆలయంలోని కామేశ్వరీదేవికి వేదపండితులు, అర్చకులు ప్రత్యేక కుంకుమార్చన పూజలను నిర్వహిస్తారు. ఈశ్వర్ నగర్ కాలనీలో జమ్మిచెట్టుకు పూజలు నిర్వహిస్తారు.

బండిఆత్మకూరు: ఓంకార క్షేత్రంలో ఉమామహేశ్వరి అమ్మవారు శుక్రవారం మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. అనంతరం భక్తులు దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని కిషన్‌సింగ్‌వీధి, సిద్ధేశ్వరాలయం, అంబాభవానీ ఆలయాల వద్ద ప్రతిష్ఠించిన దుర్గాదేవీ అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకరణలో దర్శనమిచ్చారు. వద్ద అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు.

నంద్యాల (కల్చరల్): నంద్యాల పట్టణంలో అమ్మవారు పలు రూపాలలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈవోలు లక్ష్మీనారాయణ, భగవత్ సేవా సమాజ్ కమిటీ అధ్యక్షుడు సముద్రాల సూరయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసు, జిల్లా అధ్యక్షుడు నాగమహేశ్ పాల్గొన్నారు.

పాణ్యం: దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో అమ్మవారు మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు కాళికా మాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కనకదుర్గా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు సంతానలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

గడివేముల: మండల కేంద్రంలోని అమ్మవారిశాలలో అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

నందికొట్కూరు: వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేకంగా పంచామృతాలతో, పంచ ద్రవ్యాలతో ఆలయ అర్చకులు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు.

కొత్తపల్లి: దసర శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలనుభారతి సరస్వతి అమ్మవారు శుక్రవారం మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈవో రామలింగారెడ్డి ఆదేశాల మేరకు ప్రాతఃకాల సమయంలో అమ్మవారికి ఆలయ పురోహితులు అమ్మవారికి నూతన వస్త్రాలంకరణ, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చన, సహస్రనామార్చకణ మహా మంగళహారతులు పూజలు నిర్వహించారు. సప్తశివాలయాల్లోని ఉమామహేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాది క్రతువులు చేశారు. సంగమేశ్వరంలోని ఎగువ ఉమా మహేశ్వరస్వామి ఆలయంలో పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు.

పాములపాడు: పాములపాడులోని చౌడేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలను పురోహితుడు కోదండరామయ్యశర్మ నిర్వహించారు. మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.



ఆత్మకూరులో మహిషాసుర మర్దిని అలంకరణలో వాసవీదేవి, దుర్గాదేవి అమ్మవార్లు, గడివేముల, నందికొట్కూరు, కొలను భారతి క్షేత్రం, పాములపాడులో మహిషాసుర మర్దిని అలంకారం, పాణ్యంలో మహాలక్ష్మీదేవి, కాళికామాత అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

1990లో మహానందికి రతన్ టాటా

● మహానంది ఆలయ ప్రధాన అర్చకుడు అర్జునశర్మ



మహానంది, అక్టోబరు 11: పారిశ్రా మిక దిగ్గజం రతన్ టాటా 1990లో మహానందీశ్వరుడి దర్శనం కోసం క్షేత్రానికి వచ్చారని ఆలయ ప్రధాన అర్చకుడు మామిళ్ళపల్లి అర్జునశర్మ తెలిపారు. శుక్రవారం ఆయన మహానందిలో మాట్లాడుతూ మహా నందిలో ఒక రోజు అంతా అప్పటి శంభూప్రియా విశ్రాంతి భవనంలో తన అనుచరులతో రతన్‌టాటా విడిది చేశారని తెలిపారు. ప్రధాన ఆలయాల్లోని స్వయంభూ లింగాన్ని చూసి భక్తి పారవశ్యంతో మునిగి పోయారన్నారు. ఇక్కడి జలసంపద చూసి దేశంలో మరెక్కడ లేదని కొనియాడారని చెప్పారు. పూజల అనంతరం ఆలయ అర్చకులతో పాటు కొంతమంది ఆలయ సిబ్బందికి రతన్‌టాటా బంగారు నాణేలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఫలహారాలను తయారు చేసే సిబ్బందిని తన వెంట ప్రత్యేక వాహనాల్లో తెచ్చుకొన్నారని చెప్పారు.

దసరా సందడి

● జనంతో కిటకిటలాడిన ఆత్మకూరు, నందికొట్కూరు పట్టణాలు
● పూజా సామగ్రిని కొనుగోలు చేసిన ప్రజలు
● విజయ దశమికి ఏర్పాట్లు పూర్తి



నందికొట్కూరులో జమ్మి చెట్టు వద్ద ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం



ఆత్మకూరులో పూల అంగళ్ల వద్ద సందడి

ఆత్మకూరు, అక్టోబరు 11: దసర ఉత్సవాల్లో భాగంగా అశ్వయిజ శుద్ధ మహర్నవమి శుక్రవారం పట్టణంలో వెలసిన వాసవీ కన్యకా పరమేశ్వరి, చౌడేశ్వరి అమ్మవార్లు మహిషాసురమర్ధని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా పట్టణంలోని జంబులాపరమేశ్వరీదేవి, మల్లెలమ్మ, కాళికాంబ, అంబాభవానీ ఆలయాల్లో కూడా దేవతామూర్తులు ప్రత్యేక అలంకరణలో కొలువుదీరారు. దసరా రోజున సాయంత్రం భక్తులు పట్టణ శివార్లలోని శ్రీశైలం రస్తాలో వున్న శమీ వృక్షం చుట్టూ ప్రదక్షణలు చేసి మొక్కులు తీర్చుకోనున్నారు. అక్కడి నుంచి ఆలయాలను దర్శించి తరించనున్నారు. ఇందుకోసం ఆయా ఆలయాల కమిటీ నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దసర పండుగ సందర్భంగా శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని పలు దుకాణాలు జనంతో కిక్కిరిసిపోయాయి. అలాగే మామిడి తోరణాలు, అరటి ఆకులు, పూలు, ఇతర సామగ్రి కొనుగోలు చేసేందుకు జనం తరలిరావడంతో పట్టణంలోని కప్పలకుంట, గౌడ్‌సెంటర్ తదితర ప్రాంతాల్లో రద్దీ నెలకొంది.

నందికొట్కూరు: దసరా సందర్భంగా నందికొట్కూరు పట్టణం రద్దీతో కిటకిలాడింది. ఏ షాపు చూసినా జనంతో రద్దీగా కనిపించింది. దసరా పండుగా సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు సరుకులు, కొత్త దుస్తులు, పండుగ సరుకు కోసం పట్టణానికి అధిక సంఖ్యలో చేరుకున్నారు. పండుగ సందర్భంలో రైతులు, వ్యాపారులు బంతిపూలు, మామిడాకులను రోడ్డుపైన పోసి అమ్మారు. పట్టణంలోని జమ్మిచెట్టును సిద్ధం చేశారు. పండువ సందర్భంగా జమ్మికి వెళ్లేందుకు కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారిలో మేళతాళాలపై జమ్మికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన ఎమ్మెల్యే జయసూర్య

నందికొట్కూరు, అక్టోబరు 11: విజయవాడలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పలుచాని మహేశ్వర్‌రెడ్డి, సర్వోత్తమరెడ్డి ఉన్నారు.



విజయవాడలో మంత్రి లోకేశ్‌ను కలిసిన ఎమ్మెల్యే జయసూర్య

పోలీసు స్టేషన్లలో ఆయుధ పూజ



ఆత్మకూరులో ఆయుధ పూజలో పాల్గొన్న రూరల్ సీఐ సురేష్‌కుమార్‌రెడ్డి తదితరులు

ఆత్మకూరు, అక్టోబరు 11: ఆత్మకూరు పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో శుక్రవారం అశ్వయిజ శుద్ధ మహర్నవమిని పురస్కరించుకుని ఆయుధపూజను శాస్రోక్తంగా చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లోని ఆయుధాలకు పురోహితులు గరుడాద్రి సత్యనారాయణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయుధ పూజ ప్రాముఖ్యతను వివరించారు. ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్‌రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నందికొట్కూరు: నందికొట్కూరు సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆయుధ పూజ చేశారు. పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ శాఖ కార్యాలయాల్లో పోలీసులు ఆయుదాలకు పూజలు నిర్వహించారు. టౌన్, రూరల్ సీఐలు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, ఎక్సైజ్‌శాఖ సీఐ రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారుడికి అభినందన

ఆత్మకూరు, అక్టోబరు 11: ఆత్మకూరు పట్టణానికి చెందిన అబ్దుల్‌హక్ అనే క్రీడాకారుడు రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడలకు ఎంపిక కావడంతో శుక్రవారం ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్‌కుమార్‌రెడ్డి అభినందించారు. కర్నూలులోని టౌన్ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న అబ్దుల్‌హక్ ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-17 విభాగం ఎంపిక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉమ్మడి కర్నూలు జట్టులో స్థానం దక్కించుకున్నారు. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయిలో క్రికెట్ క్రీడల్లో అబ్దుల్‌హక్ పాల్గొననున్నారు. ఈసందర్భంగా ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్‌కుమార్‌రెడ్డి క్రీడాకారుడు అబ్దుల్‌హక్‌ను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో క్రీడల్లో కూడా రాణించి ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

వైద్యశాల తనిఖీ

శ్రీశైలం, అక్టోబరు 11: నుండిపెంట గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా కలిసి వారికి అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్యులతో కలిసి సమీక్ష నిర్వహించారు. వైద్యశాలలో ఎదుర్కొంటున్న సమస్యలు, ఔషధాల కొరత, సిబ్బంది కొరత తదితర వాటిపై కూలంకుషంగా చర్చించి త్వరలోనే సమస్యల పరిష్కారదిశగా ముందుకెల్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా శ్రీశైలం మండలంలో అధిక సంఖ్యలో పేద ప్రజలు ఉన్నారని వారికి సకాలంలో వైద్యసేవలు అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు. తరువాత స్థానిక జెన్‌కో గెస్ట్ హౌస్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసి స్థానిక సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. సమస్యలన్నింటినీ త్వరలోనే ఆయా అధికారులతో పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానని తెలిపారు. అలాగే సొంత ఇళ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటటాయించేలా చేస్తానన్నారు. రాష్ట్రంలో ఈ నెల 14 నుంచి 20 వరకు రాష్ట్రమంతటా పండుగ వాతావరణం నెలకొంటుందని, శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధికి రూ. 20 కోట్లు మంజూరు చేశారన్నారు.



ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే

ఉల్లిగడ్డ కేజీ రూ.35

నంద్యాల రూరల్, అక్టోబరు 11: ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతు బజార్లలో శనివారం నుంచి కిలో రూ.35కే టమోటా, ఉల్లిగడ్డలను పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ జిల్లా అగ్రిటెక్, మార్కెటింగ్ అధికారి అబ్దుల్ రెహమాన్ శుక్రవారం తెలిపారు. నేటినుండి సామా న్యులకు అందుబాటు ధరలో టమోటా, ఉల్లిగడ్డలను పట్టణంలోని రైతు బజార్లలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఉల్లిగడ్డ, టమోటాలు కిలో రూ.50 పైనే ఉండడంతో కిలో రూ.35కు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శనివారం నుంచి తగ్గిన ధరలకే టమోటా, ఉల్లిగడ్డలు రైతు బజార్లలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

గొర్రెల దొంగతనం కేసులో నిందితుడి అరెస్టు

నందికొట్కూరు, అక్టోబరు 11: గొర్రెలు, మేక పోతులను దొంగతనం చేసిన కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. మూడు రోజుల క్రితం పట్టణ శివారులోని పగిడ్యాల రోడ్డులోని పొల్లాల్లో పాండురంగడు జీవాల మందను అపుకొని ఉన్నారు. ఓర్వకల్లు మండలం ఉశేనాపురం గ్రామానికి చెందిన ప్రవీణ్ (20) ఒక గొర్రె, ఒక పొటేలు, 2 మేకపోతులు, పొలాలకు పిచికారీ చేసే తైవాన్ పంపును దొంగలించాడు. శుక్రవారం పోలీసులకు నందికొట్కూరు మార్కెట్ యార్డు సమీపంలో నిందితుడు ఉన్నాడని సమాచారం రావడంతో అక్కడి వెళ్లి అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

'గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే చర్యలు'

కొత్తపల్లి, అక్టోబరు 11: ప్రశాంతంగా ఉండే పల్లెసీమల్లో ఎవరైనా గొడవలు సృష్టిస్తే చర్యలు తప్పవని ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం సీఐతో పాటు స్థానిక ఎస్ఐ కేశవులు మండలంలోని కపిలేశ్వరం, పాతమాడుగుల, ముసలిమడుగు, సిద్దేశ్వరం గ్రామాలను సందర్శించారు. అనంతరం సీఐ ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ప్రజలతో మాట్లాడారు. సారా, మద్యంకు బానిసలై కాపురాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. అలాగే ఎవరైనా ఆ వర్గం, ఈ వర్గం అంటూ వర్గవిభేదాలు సృష్టించి గొడవలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దసరా పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

అందరికీ దుర్గామాత ఆశీస్సులు ఉండాలి

● నంద్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్



నంద్యాల రూరల్, అక్టోబరు 11: దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్ అన్నారు. విజయదశమిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుకోవాలని, దుర్గామాత ఆశీస్సులకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

'తపాలా సేవలను సద్వినియోగం చేసుకోండి'

ఆత్మకూరు, అక్టోబరు 11: తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు పోస్టుమాస్టర్ మహెబూబ్ అన్నారు. తపాలా వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం డాక్ చౌపాల్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారులపై పోస్టల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించి ఆయా సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ కేవలం ఉత్తరాల బట్వాడకే పరిమితం కాకుండా తపాలా వ్యవస్థలో పొదుపు, బీమా వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ఆయా సేవలు, పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు తపాలా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాములేటి, విజయ్, షేక్షావలి తదితరులు ఉన్నారు.

'నంద్యాలలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలి'

నంద్యాల రూరల్, అక్టోబరు 11: నంద్యాల జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆల్‌మేవా జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్ఎండీ అబులైస్, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్‌బాషా కోరారు. శుక్రవారం కలెక్టర్ రాజకుమారిని ఆల్‌మేవా నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. అబులైస్ మాట్లాడుతూ నంద్యాలలో పీఎంజేవీకే పథకంతో నిర్మిస్తున్న ఆరు భవన సముదాయాలలో ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సద్భావనాభవన్‌ల ప్రక్రియ ఇప్పటివరకు ప్రారంభం కాలేదని, వీటి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నంద్యాలలో వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నాయని అందులో పనిచేసే ఉద్యోగుల పిల్లలు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని అన్నారు. కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి స్థల కొరతతో డోన్‌కు తరలిపోయిందని, అయితే నంద్యాలలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న దూరదర్శన్ కేంద్రానికి ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు.



కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న అబులైస్

విజయదశమి శుభాకాంక్షలు

నంద్యాల (కల్చరల్), అక్టోబరు 11: జిల్లా ప్రజలకు మంత్రులు, అధికారులు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగను జిల్లా ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని మంత్రులు ఎన్‌ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి, కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణాలు ఆకాక్షించారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ రాజకుమారి

నంద్యాల (కల్చరల్), అక్టోబరు 11: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా ఈ నెల 13 నుంచి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజకుమారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామల్లో ఉన్న మట్టి మిద్దెలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాల భవనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా తగు జాగ్రత్తతో ఉండాలని కలెక్టర్ కోరారు.

మహానందిలో సీఐడీ డైరెక్టర్ పూజలు



పూజలు నిర్వహించి వస్తున్న సీఐడీ డైరెక్టర్ నగేష్

మహానంది, అక్టోబరు 11: మహానంది క్షేత్రంలో సీఐడీ డైరెక్టర్ నగేష్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ముఖద్వారం వద్ద అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయాల్లో సీఐడీ డైరెక్టర్ కుటుంబ సమేతంగా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రధాన ఆలయాల్లో స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. కల్యాణ మండపంలో వేదపండితులు వీరిని సన్మానించారు. వీరి వెంట సీఐడీ ఎస్ఐ భరత్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసు నమోదు

కర్నూలు, అక్టోబరు 11: నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వెంకట రమణయ్య, గంగాధర్, రమణ, ప్రవీణ్ రెడ్డిలపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సీఐ మధుసూదన్ తెలిపారు. రెండు రోజుల కిందట శరీన్‌నగర్‌కు చెందిన శ్రీనివాసరెడ్డిపై బుధవారం అర్ధరాత్రి తర్వాత శ్రీనివాసరెడ్డిపై ఓ స్థలం వివాదంలో చిన్నపాటి కత్తితో దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశామని సీఐ చెప్పారు.

● ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వెంకటనాయుడు, అతని అనుచరులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. వెంకటనాయుడుకు చెందిన కళ్యాణ మండపం సమీపంలో శాంతిరాజ్ అనే వ్యక్తి టీస్టాల్ నడుపుతున్నాడు. టీస్టాల్ ఖాళీ చేయాలని బెదిరిస్తున్నాడని శాంతిరాజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఈ కేసు నమోదు చేశామన్నారు. అలాగే తన టీ స్టాల్‌ను శాంతిరాజ్ బలవంతంగా లాగేసుకున్నాడని, తన టీస్టాల్ తనకు ఇప్పించాలని మరియమ్మ అనే మహిళ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు శాంతిరాజ్‌పై కూడా కేసు నమోదు చేసినట్లు సీఐ మధుసూదన్ తెలిపారు.

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : బీసీ



బనగానపల్లె, అక్టోబరు 11: జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, అమ్మవారి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆకాక్షించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలని కోరారు. అలాగే బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ, బీసీ సోదరులు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, బీసీ రామనాథరెడ్డి, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు టంగుటూరు శ్రీనయ్య, నియోజకవర్గం ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు వేర్వేరు ప్రకటనల్లో తెలియజేశారు.

నకిలీ ఆర్టీవో అధికారుల అరెస్టు

రిమాండ్‌కు తరలింపు



నకిలీ ఆర్టీవోలను అరెస్టు చేసిన వన్‌టౌన్ సీఐ శ్రీరామ్

ఆదోని, అక్టోబరు 11 : ఆర్టీవో అధికారులమని చెప్పి వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వన్‌టౌన్ సీఐ శ్రీరామ్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఆదోని పట్టణంలోని అంబేడ్కర్ నగర్ కాలనీకి చెందిన అశోక్ కుమార్ గతంలో ఆర్టీఏ కార్యాలయంలో అధికారుల వద్ద జిరాక్స్ మిషన్ పెట్టుకుని వారికి సహాయకుడిగా పని చేసేవారు. ఆ పని మానేసిన అశోక్ కుమార్ డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో గతంలో ఆర్టీవో దగ్గర పని చేసిన అనుభవంతో పక్కా ప్లాన్ రచించాడు. అశోక్ కుమార్‌కు సహాయకుడిగా వీరేష్‌ను ఏర్పాటు చేసుకొని ఆర్టీవో అధికారులుగా అవతారమెత్తారు. ఈ నెల 7వ తేదీ సోమవారం రాత్రి 12 గంటల సమయంలో కొత్త బ్రిడ్జిపై మకాం వేశారు. బ్రిడ్జిపై నుంచి వెళ్లే వాహనాలను నిలుపుదల చేసి రికార్డులు చూపాలని, డ్రైవింగ్ లైసెన్స్, బండి రికార్డులతోపాటు లారీలో లోడు ఎక్కడికి తీసుకెళ్తున్నారని తెలుసుకొని వారి నుంచి డబ్బులు వసూలు చేయడానికి పూనుకున్నారు. 7వ తేదీ రాత్రి కేరళ రాష్ట్రానికి చెందిన డ్రైవర్ ఎస్ సుబీష్, క్లీనర్ వినోద్ కేఏ 01, ఏజే 9676 నంబర్ గల లారిలో తాండూర్ నుంచి నాపరాయిని లోడు చేసుకుని ఆదోని టౌన్‌లోని కొత్త బ్రిడ్జి దగ్గరకు చేరుకున్నారు. ఇంతలోనే అక్కడే మకాం వేసి ఉన్న అశోక్ కుమార్, వీరేష్‌లు లారీని నిలుపుదల చేశారు. తాళాలు ఇవ్వాలని, ఆర్టీవో అధికారులమని చెప్పుకున్నారు. లారీని వదలాలంటే రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్‌రు. ఇదే విషయాన్ని ఓనర్‌కు వివరించగా రూ.1500 ఇవ్వాలని చెప్పాడు. దీంతో క్లీనర్ దగ్గర ఉన్న మొబైల్ నుంచి ఫోన్‌పే చేస్తామని చెప్పారు. దీంతో కోపోద్రిక్తులైన నకిలీ ఆర్టీవోలు అశోక్ కుమార్, వీరేష్‌లు డ్రైవర్ క్లీనర్‌పై చేయి చేసుకున్నారు. భయపడిన వారు కేకలేస్తూ వారి నుంచి తప్పించుకోవడానికి పరిగెత్తారు. అటుగా వెళుతున్న వారు గమనించి ఏమైందో తెలుసుకునే లోగానే నకిలీ ఆర్టీవోలు అక్కడి నుంచి పరారయ్యారు. లారీ డ్రైవర్ సుబీష్ ఫిర్యాదు మేరకు వన్ టౌన్ సీఐ శ్రీరామ్ కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించారు. సీసీ కెమెరాల సాయంతో అశోక్ కుమార్, వీరేష్‌లను గుర్తించారు. శుక్రవారం తిమ్మారెడ్డి బస్టాండ్ సమీపంలో ఉన్న అశోక్‌కు మార్, వీరేష్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

వడ్డీ నుంచి రైతన్నలకు విముక్తి

డీసీసీబీ నిర్ణయాన్ని వెల్లడించిన సీఈవో

కర్నూలు(అగ్రికల్చర్), అక్టోబరు 11: రైతులకు డీసీసీబీ తీపి కబురు అందించింది. 2019 ఏప్రిల్ 1వ తేదీ నాటికి రుణాలు తీసుకొని 2022 డిసెంబరు 14 నాటికి గడువు తీరిన రైతులు ఒకేసారి బకాయిలను చెల్లిస్తే వడ్డీ కట్టాల్సిన అవసరం ఉండదు. కర్నూలులోని బ్యాంకు కార్యాలయంలో సీఈవో విజయకుమార్, జీఎం రామాంజనేయులు శుక్రవారం వడ్డీ ఉపశమన పథకం వివరాలను వెల్లడించారు. వాయిదాలో వడ్డీ 75 శాతం, లేదా 50 వేలకు మించకుండా మినహాయింపు జరుగు తుందని, అదేవిధంగా రుణం మొత్తం చెల్లింపు నాటికి అన్ని బకాయి కంతులు పూర్తిగా చెల్లించినట్లయితే ఈ పథకం రైతులకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ అవకాశం రైతులకు ఈ ఏడాది డిసెంబరు వరకు ఉంటుందని తెలిపారు. అదే విధంగా కర్షక వృద్ధి డిపాజిట్ పథకాన్ని ప్రవేశ పెట్టామని ఈ పథకంలో 333 రోజులు డిపాజిట్ చేస్తే సీనియర్ సిటిజన్లకు 8 శాతం, 50 సంవత్సరాలలోపు వారికి 7.50 శాతం వడ్డీ చెల్లింపు ఉంటుందని వివరించారు.

సీఎం చంద్రబాబు చొరవతో రాష్ట్రానికి నిధులు



మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సుబ్బారెడ్డి

డోన్, అక్టోబరు 11: సీఎం చంద్రబాబు చొరవతో కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు వస్తున్నాయని రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాదులో మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తిని, కేఈ ప్రతాప్‌లను సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు . పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ప్రధాని మోదీని కలిసిన తర్వాత పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం తొలిసారిగా అడ్వాన్సు రూపంలో రూ.2,424 కోట్లు నిధులను మంజురు చేసిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఆలంకొండ నబీసాహేబ్, మర్రి శ్రీరాములు, ఆలా మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు

అమ్మవారికి వెండి శంఖం సమర్పణ



వెండి వస్తువులను పురోహితులకు అందజేస్తున్న భక్తుడు

కొత్తపల్లి, అక్టోబరు 11: కొలనుభారతి పుణ్యక్షేత్రంలోని సరస్వతిదేవికి రూ.1.10 లక్షలు విలువ గల వెండి ఆభరణాలు నంద్యాలకు చెందిన ఓ భక్తుడు బహూకరించారు. శుక్రవారం శరన్నవరాత్రులను పురస్కరించుకుని నంద్యాల పట్టణానికి చెందిన బి.సుబ్రహ్మణ్యం అను భక్తుడు అమ్మవారికి వెండి శంఖం, వెండి జల్లెడను ఆలయ పురోహితులు చక్రపాణిశర్మకు అందజేశారు. వీటి విలువ రూ.1.10 లక్షలు ఉంటుందన్నారు. కుటుంబసభ్యులతో విచ్చేసిన సుబ్రహ్మణ్యంకు ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు చేయించి శాలువలతో సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

'పీఆర్సీ అమలులో జాప్యం'



మాట్లాడుతున్న కాళింగిరి కుమార్

నంద్యాల రూరల్, అక్టోబరు 11: ఉద్యోగ, ఉపాధ్యాయ ఆకాంక్షలకు, అభిమతానికి అనుగుణంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం 12వ పీఆర్సీ అమలు విషయంలో జాప్యం చేస్తోందని ఎస్టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధాకర్, కాళింగిరికుమార్ అన్నారు. శుక్రవారం నంద్యాలలోని కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియమించిన కమిషనర్ రాజీనామా చేసినప్పటికీ ఆ విషయంలో ప్రభుత్వ వైఖరి వెల్లడించలేదన్నారు. మధ్యంతర భృతి ప్రకటించలేదని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం నిరాశను పెంచకుండా సత్వరమే నిధులు మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం విడతలవారీగా మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధరణికుపేంద్ర, మాతృనాయక్, వెంకటరాముడు, జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు రాము, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

తమ్ముడిని హత్య చేసిన అన్న

●తండ్రికి గాయాలు

●నిందితుడిపై రెండు కేసులు నమోదు

రుద్రవరం, అక్టోబరు 11 : మద్యం మత్తులో తండ్రిపై అన్న దాడి చేస్తుండగా తమ్ముడు అడ్డుకోబోయి బలైపోయాడు. ఈ సంఘటన రుద్రవరం మండలం బి. నాగిరెడ్డిపల్లె గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన నల్లవారి నడిపి ఓబన్న మద్యం మత్తులో గొడవలకు దిగిన పెద్దకుమారుడైన ఓబులేసుకు నచ్చజెప్పబోయాడు. ఈ సందర్భంగా ఓబులేసు తండ్రిపై దాడి చేశాడు. అడ్డుకోబోయిన తమ్ముడు కర్రెన్న అలియాస్ ఇర్షాద్ (40) అన్న చేతిలో కత్తిపోటుకు గురయ్యాడు. కర్రెన్నను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అతని భార్య కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓబులేసుపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు సీఐ వంశీధర్, ఎస్ఐ వర ప్రసాద్ తెలిపారు. నిందితుడ్ని ఆళ్లగడ్డ కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండుకు ఆదేశించినట్లు వారు తెలిపారు.

చికిత్స పొందుతూ ఫీల్డు అసిస్టెంట్ మృతి

మిడుతూరు, అక్టోబరు 1: చికిత్స పొందుతూ శుక్రవారం ఫీల్డు అసిస్టెంట్ మృతి చెందాడు. మిడుతూరు మండలంలోని నాగలూటి గ్రామానికి చెందిన అబ్దుల్లా (31) చింతలపల్లి గ్రామంలో విద్యుత్ శాఖలో ఫీల్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత నెల 21న లైన్ ఇన్‌స్పెక్టర్ సంపత్ కుమార్, సచివాలయ ఉద్యోగి సందీప్, ఫీల్డు అసిస్టెంట్ అబ్దుల్లా కలిసి చింతలపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు వెళ్లారు. అబ్దుల్లా విద్యుత్ స్తంభం ఎక్కి పని చేస్తుండగా కరెంట్ షాక్‌కు గురై కింద పడ్డాడు. మిడుతూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం అబ్దుల్లా మృతి చెందినట్లు బంధువులు, పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి దూదేకుల రజియాబి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ సుబ్బయ్య తెలిపారు.

సరసమైన ధరలకు నిత్యావసరాలు



నిత్యావసరాల కౌంటర్‌ను ప్రారంభించిన జేసీ విష్ణుచరణ్

నంద్యాల (కల్చరల్), అక్టోబరు 11: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందించడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ తెలిపారు. శుక్రవారం నంద్యాలలో శ్రీనివాసనగర్ లోని రైతు బజార్‌లో పౌరసరఫరాల శాఖ ఏర్పాటుచేసిన ప్రత్యేక విక్రయ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. జేసీ మాట్లాడుతూ నంద్యాలలో శ్రీనివాసనగర్ రైతుబజార్, టెక్కె మార్కెట్‌యార్డు, ఆత్మకూరులో రెండు కేంద్రాలు, నందికొట్కూరు, బనగానపల్లె మండల కేంద్రంలోనూ ప్రత్యేక విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. సన్‌ఫ్లవర్ లీటరు రూ.124, పామాయిల్ లీటరు రూ.110కు ప్రత్యేక కౌంటర్లలో విక్రయిస్తున్నట్లు జేసీ తెలిపారు.

ఆంధ్రజ్యోతి
నవ్య 6
కుటుంబ కదంబం
శనివారం ● 12 అక్టోబరు 2024

దేవీ నవరాత్రులు

నేటి అలంకారం
శ్రీరాజరాజేశ్వరీ దేవి
ఆశ్వయుజ శుద్ధ నవమి/దశమి
(విజయదశమి)- శనివారం



శరన్నవరాత్రి మహోత్సవాల్లో... చివరి రోజైన విజయ దశమి నాడు విజయవాడ కనకదుర్గమ్మ శ్రీరాజరాజేశ్వరీ దేవిగా దర్శనమిస్తారు. ఆమె సకల భువన బ్రహ్మాండాలకు అధిదేవత. షోడశ మహా మంత్ర స్వరూపిణి అయిన శ్రీరాజరాజేశ్వరిని మహాత్రిపుర సుందరిగా, అపరాజితాదేవిగా భక్తులు ఆరాధిస్తారు. అపరాజితాదేవి పేరు మీద 'విజయదశమి' ఏర్పడింది. విజయాన్ని సాధించింది కాబట్టి 'విజయ' అని అంటారు. పరమ శాంత స్వరూపంతో, చిరునవ్వులు చిందిస్తూ, చెరుకుగడ చేతితో పట్టుకుని ఆమె దర్శనమిస్తుంది. మణిద్వీపంలో శ్రీపురంలో నివాసం ఉండే ఆమెను 'చింతామణి'గానూ పిలుస్తారు. పరమేశ్వరుడి అంకం ఆసనంగా... ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను భక్తులకు ఆమె అనుగ్రహిస్తుంది. మాయామోహితమైన మానవ చైతన్యాన్ని యోగమూర్తిగా ఉద్దీపనం చేస్తుంది. అనంత శక్తి స్వరూపమైన శ్రీ చక్రానికి అధిష్ఠాన దేవత అయిన శ్రీ రాజరాజేశ్వరీ దేవిని పూజిస్తే సమస్త శక్తులూ సమకూరుతాయనీ, మన సారా కొలిస్తే బ్రహ్మజ్ఞానాన్ని ఆమె కలుగజేస్తుందనీ నమ్మిక. దసరా ఉత్సవాల సంపూర్ణ పుణ్యాన్ని భక్తులందరికీ అందించే చల్లని తల్లి దుర్గమ్మను రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో దర్శిస్తే సకల శుభాలు, విజయాలు లభిస్తాయన్నది భక్తుల విశ్వాసం. అమ్మవారిని ఎరుపు రంగు గాజులతో అలంకరించి, కుంకుమార్చన చేయడం శ్రేష్ఠం.

నైవేద్యం: పరమాన్నం, ఆరు రుచులతో కూడిన (షడ్రసోపేత) పదార్థాలు
అలంకరించే చీర రంగు: ఆకుపచ్చ, తెలుపు
వేటితో అర్చించాలి: ఎర్రటిపూలు
పారాయణ చెయ్యాల్సినవి: లలితా సహస్రనామం



నేడు విజయదశమి

తెలుగు వారికి పండగలంటే ఎంత ముఖ్యమో.. ఆ పండగల సందర్భంలో చేసే వంటలు కూడా అంతే ముఖ్యం. పండుగల సందర్భంగా చేసుకొనే అనేక వంటలను మన పూర్వీకులు గ్రంథస్తం చేశారు. అలాంటి కొన్ని అరుదైన వంటలను దసరా పండగనాడు చేసుకోవటానికి వీలుగా మీకు అందిస్తున్నాం..

వంటిల్లు


దసరా వేళ అరుదైన వంటలు

సరడాల పాసెం

క్రీ.శ. 1800 నాటి 'వెంకటాచల విహార శతకం'లో 'సరడాల పాసెం' అనే వంటకం ప్రస్తావన ఉంది. సంస్కృతంలో వంకీల నెక్లెస్ శరణ్ణ అంటారు. బహుశా అందుకే వెంకటాచల కవి తెలుగులో దీనిని తెలుగులో 'సరడు' అన్నారు. సరడాల పాసెం అంటే వంకీల దండలాగా ఒత్తి వండిన పాలతాలికల్లాంటి వంటకం. శ్రీనాథుడు రాసిన 'చిరువడముల పాయసం' కూడా ఇదే కావచ్చు. వడములంటే తాళ్ళు. సన్నని తాళ్లలా ఒత్తి కలిపితే చిరువడముల పాయసం.

కావాల్సిన పదార్థాలు
సగ్గుబియ్యం- ఒక కప్పు, బియ్యపు పిండి- రెండు కప్పులు, బెల్లం పొడి- ఒక కప్పు, పాలు- ఒక లీటరు, డ్రైఫ్రూట్స్- తగినన్ని, నెయ్యి- తగినంత ఏలకుల పొడి- ఒక చెంచా, నీళ్లు- తగినన్ని

తయారీ విధానం
- ముందుగా సగ్గుబియ్యాన్ని బాగా కడిగి - రెండు గంటలు నానబెట్టాలి.
- ఒక మూకుడులో నెయ్యిని కాచి.. దానిలో డ్రైఫ్రూట్స్‌ను వేసి వేయించాలి. వాటిని బయటకు తీసి ఒక ప్లేటులో చల్లార్చాలి.
- ఆ మూకుడులోనే సగం కప్పు బెల్లం పొడి, నీళ్ల కలిపి లేత పాకం పట్టాలి. దానిలో కప్పు బియ్యం పొడి వేసి ముద్దగా చేయాలి.
- ఇలా చేసిన ముద్దను సన్నని దారపు పోగుల్లా ఒత్తుకోవాలి. వీటిని కొద్ది సేపు ఆరనివ్వాలి.
- మరో గిన్నెలో పాలను బాగా మరిగించాలి. ఈ పాలలో సగ్గు బియ్యం వేసి ఉడికించాలి. ఇలా ఉడికిన పాలలో మిగిలిన సగం కప్పు బెల్లం వేయాలి.
- ఈ మిశ్రమం చిక్కపడుతున్న సమయంలో దానిలో ముందుగా చేసి ఉంచిన బియ్యపు తాలికలను వేయాలి. ఆ తర్వాత డ్రైఫ్రూట్స్‌ను వేయాలి.



జాగ్రత్తలు
- బెల్లం పాకం పట్టే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. పాకం ముదిరితే తాలికలు చేయటం చాలా కష్టమయిపోతుంది.
- పాలను ఎంత ఎక్కువగా కాస్తే- అంత చిక్కని పాసెం తయారవుతుంది.



ఆవపచ్చడి

ఆహారాన్ని సులభంగా అరిగించే శక్తి ఆవపచ్చడికి ఉంది. అందుకే ఒకప్పుడు పండగ రోజుల్లో ఆవపచ్చడిని తప్పనిసరిగా చేసేవారు. "ముకు మండై యేర్చు నావం జిగుర్కొను పచ్చళ్ళు" అంటూ రాయల వారు ఆముక్తమాల్యదలో ఆవకూరనీ, ఆవపచ్చడినీ జలుబు నీళ్ల వదిల్చే ముక్కుమందుగా అభివర్ణించాడు. "మిసిమి కలిగిన బంగారపు రంగు పుల్లపెరుగులో ఆవపిండి కలిపి తాలింపు పెట్టిన ఆవపెరుగుపచ్చడిని అతిథులు ఆస్వాదిస్తూ దాన్ని జుర్రుకోగానే.. ఆ ఘాటుకి మూర్ధాలదిరి, ఒర్రదనం నషాలానికి అంటిందనీ.. ముక్కుల్లోంచి పొగలు వెడలినాయనీ" అంటాడు శ్రీనాథుడు. అలాంటి ఆవపచ్చడి ఎలా చేయాలో చూద్దాం..

కావాల్సిన పదార్థాలు
ఆవాలు- రెండు చెంచాలు, కూరముక్కలు- మూడు కప్పులు, కొబ్బరి తురుము- రెండు చెంచాలు, పెరుగు- మూడు కప్పులు, తరిగిన కొత్తిమీర- రెండు స్పూనులు, ఉప్పు- తగినంత

తయారీ విధానం
- ఆవాలను దోరగా వేయించి.. వాటిని మిక్సీలో పొడి చేయాలి.
- కూరముక్కలను నీళ్లలో కానీ కుక్కర్‌లో కానీ మెత్తపడేదాకా ఉడకపెట్టాలి. ఆ తర్వాత బయటకు తీసి చల్లార్చాలి.
- ఒక గిన్నెలో చల్లారిన కూరముక్కలు, పెరుగు, కొత్తిమీర, కొబ్బరి తురుము, ఉప్పు వేసి బాగా కలపాలి. దీనిలో ఆవాల పొడిని కలపాలి.
- ఈ పచ్చడిని గంట సేపు మూతపెట్టి మగ్గనివ్వాలి. దీని వల్ల ఆవ ఘాటు పచ్చడి అంతా వ్యాపిస్తుంది.

జాగ్రత్తలు
- ఆవాలను సన్నటి సెగ మీద వేయించాలి. ఎక్కువ వేడి తగిలితే ఆవాలు మాడిపోతాయి.
- కొందరు ఈ పచ్చడిలో తాలింపు పెడతారు. తాలింపు పెట్టకపోయినా తినటానికి చాలా బావుంటుంది.

అంగరొల్లెలు

'అంగ' అంటే కాల్చు, కప్పు అని రెండర్థాలున్నాయి. ఒల్లె అంటే మృదువైనదని అర్థం. మంటలో కాల్చిన తర్వాత మృదువుగా ఉండే తత్వం ఉంది కాబట్టి శ్రీనాథుడు వీటిని అంగర పూవియలు అన్నాడు. ఉత్తర భారత దేశంలో వీటిని చోఖాబాటీ అంటారు. వీటిని వంకాయ బజ్జీ పచ్చడితో కలిపి తింటారు.

కావాల్సిన పదార్థాలు
శనగపిండి- ఒక కప్పు, జీలకర్ర- అర స్పూను, వాము- పావు స్పూను, ఎర్రకారం- ఒక స్పూను, సన్నగా తరిగిన అల్లం- అర స్పూను, పచ్చిమిర్చి- ఒక స్పూను, వెల్లుల్లి- రెండు రెబ్బలు, సన్నగా తరిగిన కొత్తిమీర- ఒక స్పూను, సైంధవ లవణం- పావు స్పూను, నిమ్మ రసం- రెండు స్పూనులు, నెయ్యి- తగినంత, నీళ్లు- తగినన్ని

తయారీ విధానం
- శనగపిండిని నీళ్లు పోసి గట్టిగా కలిపి చిన్న చిన్న ఉండలుగా చేయాలి.
- జీలకర్ర, వాము, ఎర్రకారం, అల్లం, పచ్చిమిర్చి, వెల్లుల్లి, కొత్తిమీర, సైంధవ లవణం, నిమ్మరసంలను ఒక గిన్నెలో వేసి స్పూనుతో మెత్తగా చేయాలి.
- శనగపిండి ఉండలను పూరీల మాదిరిగా ఒత్తాలి. వీటిలో తయారుచేసిన మిశ్రమాన్ని పెట్టి- చిన్న చిన్న ఉండలుగా చేయాలి. వీటికి నెయ్యి రాయాలి.
- ఈ ఉండలను బొగ్గు మీద కాల్చాలి. ఒక వేళ బొగ్గులు లేకపోతే గ్యాస్‌స్టవ్ మీద గ్రిల్ పెట్టి సన్నటి మంటపైన కాల్చాలి.
- కాల్చిన తర్వాత పైన నల్లగా ఒక పొర ఏర్పడుతుంది. ఆ పొరను వలిచి తినాలి.



జాగ్రత్తలు
- శనగపిండిని కలిపే సమయంలో ఉండలు లేకుండా చూసుకోవాలి.
- అంగరొల్లెలను కాల్చే సమయంలో జాగ్రత్తగా ఉండాలి. ఎక్కువ మంటపై కాలిస్తే బొగ్గులా మారిపోతుంది.



చెఫ్: **వి.నగేష్**
వివాహ భోజనంబు
జూబ్లీహిల్స్, హైదరాబాద్
99899 61488

అలనాటి కథ



నాకు తెలిసిన రతన్ టాటా!

గురువారం ఉదయం మామూలుగానే లేచా.. లేచిన వెంటనే పత్రికలు చూడటం అలవాటు. పేపరు తెరిచిన వెంటనే 'రతన్ టాటా ఇక లేరు' అనే హెడ్డింగ్ కనిపించింది. ఒక్క నిమిషం షాక్ తగిలినట్లు అనిపించింది. వెంటనే ప్రిన్సెస్ ఏస్రాకు మెసేజ్ పంపించాను. తనకు కూడా ఆ దుర్వార్త తెలియదు అనుకుంటా! షాక్ తింది. రతన్ టాటాతో మా అనుబంధం ఈనాటిది కాదు.



మాకు ముంబాయిలో ప్యాలెస్ ఉంది. ఈ ప్యాలెస్‌లో నాన్న రాజా ధన్‌రాజ్‌గిరి పార్టీలు ఇస్తూ ఉండేవారు. ఈ పార్టీలకు ముంబాయిలో ఉన్న రాజ కుటుంబీకులు, పార్సీ వాణిజ్యవేత్తలు, రాజకీయ నాయకులు- ఇలా అనేక మంది హాజరవుతూ ఉండేవారు. ఇలా నాకు జేఆర్‌డీ టాటా తెలుసు. ఆయన భార్య కూడా తెలుసు. ఆమె అప్పుడప్పుడు మమ్మల్ని వాళ్లింటికి మధ్యాహ్న భోజనాలకు పిలిచేది. మంచి పార్సీ వంటలు వండించి పెట్టేది. జేఆర్‌డీ ద్వారా మాకు నోవెల్ టాటా, ఆయన భార్య సినోమి కూడా తెలుసు. వారితో పాటుగా రతన్ టాటా కూడా పరిచయం ఏర్పడింది. ఆ రోజుల్లో ముంబాయి- ఇప్పుడున్నంత హడావిడిగా ఉండేది కాదు. సాయంత్రాలు అనేక మంది బీచ్ ఒడ్డున కూర్చుని స్నేహితులతో కబుర్లు చెప్పుకుంటూ ఉండేవారు. నేను కూడా అప్పుడప్పుడు స్నేహితులతో కలిసి బీచ్‌లకు వెళ్తూ ఉండేదాన్ని. ఆ సమయంలో నాకు ఉన్న స్నేహితురాలు లీనా భక్తావర్‌లో ఒక ఫ్లాట్‌లో నివసించేది. ఆ ఫ్లాట్లలోనే రతన్ కూడా నివసించేవాడు. లీనా దగ్గరకు వెళ్లినప్పుడు ఎదురుపడేవాళ్లం. మాట్లాడుకొనేవాళ్లం. ఇక నా చెల్లెలు రేణుకకు తన క్లాస్‌మేట్ అనుకుంటా. అందుకే అప్పుడప్పుడు రతన్ గురించి ప్రస్తావన వచ్చేది. రతన్ చూడటానికి అందంగా, హుందాగా ఉండేవాడు. తక్కువగా మాట్లాడేవాడు. తండ్రి మాట జవదాటడని చెప్పుకుంటూ ఉండేవాళ్లం. బహుశా అందుకే తనకు ఇష్టం లేకపోయినా అమెరికా నుంచి వచ్చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ తర్వాతి కాలంలో నేను హైదరాబాద్ వచ్చేసాను. మాకు కొంత మంది కామన్ ఫ్రెండ్స్ ఉన్నా- ఎక్కువ సార్లు కలవలేదు.

రతన్‌ను నేను మళ్లీ కలిసింది- ఫలక్ నామా ప్యాలెస్ ప్రారంభోత్సవంలో. టాటా గ్రూపునకు చెందిన తాజ్ హోటల్స్ ఈ ప్యాలెస్‌ను లీజ్‌కు తీసుకొని హోటల్‌గా పునరుద్ధరించారు. దీని ప్రారంభోత్సవానికి దేశంలోని అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. టాటా గ్రూపు ఛైర్మన్ హోదాలో రతన్ కూడా వచ్చారు. ఆ సమయంలో మళ్లీ తనను కలిసాను. కాలేజీలో ఉన్నప్పుడు ఎంత హుందాగా ఉన్నాడో.. అంతే హుందాగా ఉన్నాడు. ఆప్యాయంగా పలకరించాడు. ఆ తర్వాత మేమిద్దరం పెద్దగా కలసినది లేదు. కానీ తన వ్యక్తిత్వంతో ఒక చెరగని ముద్ర వేశాడు. నాకు తెలిసి- శత్రువులు లేని అతి కొద్ది మంది వ్యక్తుల్లో రతన్ కూడా ఒకరు. ఇక్కడ ఇంకో విషయం కూడా చెప్పాలి. 1962లో ఇండో-చైనా యుద్ధం జరుగుతున్న సమయంలో అనుకుంటా- రతన్ అమెరికాలో ఒక అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. కానీ రతన్ కొన్ని కారణాల వల్ల భారత్‌కు తిరిగి వచ్చేయాల్సి వచ్చింది. ఆ అమ్మాయి ఇండియాకు రాలేని పరిస్థితి. దాంతో ఆ పెళ్లి ఆగిపోయింది. ఆ సమయంలో ముంబాయి సోషల్ సర్కిల్స్‌లో అదొక పెద్ద వార్త. కారణం తెలియదు కానీ- ఆ తర్వాతి కాలంలో రతన్ ఎవరినీ పెళ్లి చేసుకోలేదు. ఒంటరిగానే మిగిలిపోయాడు. ఆ ఒంటరితనాన్ని కూడా హుందాగా గడిపాడు. తాను చిన్నప్పటి నుంచి నేర్చుకున్న విలువలను తుదిదాకా వీడని అతి కొద్ది మందిలో రతన్ ప్రథమ స్థానంలో ఉంటాడనటంలో ఎటువంటి సందేహం లేదు!

● **రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్**

వాటిని గెలవాలి!

పురాణపరంగానే కాకుండా సాంస్కృతికంగానూ ప్రాముఖ్యం ఉన్న పండుగ విజయదశమి. చెడుపై మంచి గెలిచిన రోజుగా దసరా పండుగను ఘనంగా నిర్వహిస్తారు. మానవులు కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు అనే అరిషడ్వర్గాలను జయించాలనీ, అదే ఈ విజయదశమి పండుగలోని అంతరార్థమనీ పెద్దలు చెబుతారు. విజయదశమి నాడు ఏది ప్రారంభించినా విజయం తథ్యం అనే విశ్వాసం ఉంది.

శమీ శత్రు వినాశినీ...

శమీ వృక్షం (జమ్మి చెట్టు)లో అపరాజితా దేవి కొలువై ఉంటుందని విశ్వాసం. విజయదశమి రోజున అపరాజితా దేవిని శమీవృక్షం వద్ద పూజించే సంప్రదాయం ఉంది. ఉద్భవించిన పవిత్రమైన దేవతా వృక్షాల్లో జమ్మి చెట్టు ఒకటని చెబుతారు. రావణ సంహారానికి ముందు శ్రీరాముడు శమీ వృక్షానికీ, అపరాజితా దేవికీ పూజలు ఆచరించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. పాండవులు అజ్ఞాతవాసం ముందు తమ ఆయుధాలను శమీ వృక్షం మీద దాచారనీ, అజ్ఞాతవాసం ముగిశాక వాటిని తిరిగి తీసుకున్నారనీ మహాభారతంలో కథ ఉంది. దసరా నాడు...



శమీ శమయతే పాపం శమీ శత్రువినాశిని అర్జునస్య ధనుర్ధారి రామస్య ప్రియదర్శిని... అనే శ్లోకం పఠించి, జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తే... శత్రు భయం తొలగి విజయం చేకూరుతుందనీ సకల కార్యసిద్ధి కలుగుతుందనీ పెద్దలు చెబుతారు.

శుభప్రదం పాలపిట్ట దర్శనం

దసరా పండుగలో శమీ వృక్షంతో పాటు పాలపిట్టకు ఉన్న ప్రాధాన్యం కూడా ఎక్కువే. పాలపిట్టను పవిత్రంగా భావించడం వెనుక ఉన్న జానపద గాథ ప్రకారం... పాండవులు అరణ్యవాసం, అజ్ఞాతవాసం పూర్తి చేసి తిరిగి వస్తూ ఉండగా, వారికి పాలపిట్ట కనిపించింది. వారు దాన్ని చూసినప్పటి నుంచీ వరుసగా అన్నీ విజయాలే కలిగాయట! అందుకే విజయ దశమి రోజున పాలపిట్టను దర్శించడం శుభప్రదంగా భావిస్తారు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో పాలపిట్టను భక్తిప్రపత్తులతో ఆరాధిస్తారు. ●



భోజన విధి

భోజనకుతూహలం
ఆహారంతో ఆరోగ్యం

ఆయుర్వేద సంహితా గ్రంథాల యుగం తరువాత ఆహార ప్రాధాన్యతని వివరిస్తూ 15వ శతాబ్దిలో క్షేమశర్మ- "క్షేమకుతూహలం". 15వ శతాబ్దిలో పండిత రఘునాథ సూరి "భోజనకుతూహలం" గ్రంథాలను వెలువరించారు. క్షేమకుతూహలంలో లేని అనేక ఆహారవైద్య విషయాలు భోజనకుతూహలంలో ఉన్నాయి. 1678లో తంజావూరులో మరాఠా రాజ్యస్థాపన చేసిన ఏకోజీ (శివాజీ సవతి సోదరుడు) రాణి దీపాంబికల ప్రోత్సాహంతో రఘునాథ పండితుడు భోజన కుతూహలం రాశాడు. తంజావూరులోనే నివసించాడు. అక్కడి తెలుగు వారితో పరిచయం కారణంగా భోజన కుతూహలంలో తెలుగుదనం కనిపిస్తుంది. ఇది సంస్కృత రచనే అయినా మనకు దగ్గరగా ఉంటుంది. కుతూహలం అంటే ఉత్సాహం, కోరిక అనే కాదు, అద్భుతమైన, ఉన్నతమైన, గొప్పదైన, ప్రశంసనీయమైన అనే అర్థాలు కూడా ఉన్నాయి. భోజనం తయారీ, దాన్ని వడ్డించటం, తినటం లాంటి విషయాల్లోని శాస్త్రీయతను వివరించటమే ఈ భోజనకుతూహలం లక్ష్యం.

అన్నమే ప్రాణాన్నిస్తోంది. అన్నమే సమస్త జీవులకూ పోషణ నిస్తోంది. ఆయుష్షునిస్తోంది. ఈ సృష్టి మొత్తాన్ని సంరక్షిస్తోంది. అన్నం లేకపోతే జీవి లేదు, జీవం లేదు. ప్రాణదాత అయిన అన్నానికి దణ్ణాలు చెపుజి;కుంటూ రఘునాథ సూరి షుమారుగా 350 ఏళ్ల క్రితం రాసిన భోజన కుతూహలం గ్రంథం కుతూహలం కలిగించే అనేక ఆహార విషయాల సమాహారంగా సాగుతుంది. "ఇతి వ్యాసస్మరణాచ్చ భోజనద్రవ్యాణి తద్గుణాశ్చభిదీయతేఖ"- ఈ విధంగా వ్యాసభగవానుణ్ణి స్మరించుకుంటూ, భోజన ద్రవ్యాలు, వాటి గుణాలు చక్కగా వివరిస్తానని సంకల్పం చెప్పుకొని భోజనకుతూహలం గ్రంథాన్ని ప్రారంభిస్తాడు పండిత రఘునాథ సూరి.

"జీర్ణే హితం మితం చాద్యాత్ ఇత్యాయుర్వేదోపదేశాత్
భోక్తవ్యం సఘృతం సోష్ణం హితమ్ పథ్యం మితం తథాఖ"

అనే శ్లోకంలో ఎలాంటి ఆహారాన్ని తినాలనే విషయాన్ని వర్ణిస్తాడు, దీనిలో కొన్ని ముఖ్యమైన అంశాలున్నాయి.

జీర్ణశక్తి ఆధారంగా..

సాధారణంగా తేలికగా జీర్ణమయ్యే పదార్థాలే తినాలి. మన జీర్ణశక్తి ఎంత సమర్థమైనదో దాన్ని బట్టి తీసుకోదగిన ఆహారాన్ని ఎంచుకోవాలి. పర్వతాలు ఫలహారం చేయగలంత జీర్ణశక్తి ఉన్నవారికి ఏది తిన్నా చెల్లిపోతుంది. కానీ కడుపులో జాఠరాగ్ని అరకొరగా ఉన్నప్పుడు ఏదో ఒక సమస్య బాధిస్తూనే ఉంటుంది సమస్తమైన అనారోగ్యాలకూ జీర్ణశక్తి వైఫల్యమే మొదటి కారణం. కాబట్టి ప్రయత్న పూర్వకంగా అగ్నిబలం కాపాడలంటుంది శాస్త్రం. జీర్ణే అంటే ఒకసారి తీసుకున్న ఆహారం పూర్తిగా అరిగాకే మరో ఆహారం తినాలని.

నాలుగు సూత్రాలు

"సఘృతం సోష్ణం హితమ్ పథ్యం" అంటూ ఆహారానికి సంబంధించి నాలుగు సూత్రాలను రఘునాథ పండితుడు వివరిస్తున్నాడు. అవి
1) కల్తీ లేని మంచి నెయ్యితో భోజనం
2) వేడిగా తాజాగా ఉన్న ఆహారం
3) సరిపడే పదార్థాలను తెలుసుకుని తినటం
4) మోతాదెరిగి మితంగా తినటం



హితవైన ఆహారం

తినబోయే ముందు ఆ పదార్థం మన శరీరానికి సరిపడుతుందో.. లేదో కూడా ఆలోచన చేయాలి. ఒకప్పటికన్నా ఎలర్జీ రోగుల సంఖ్య ఇప్పుడు ఎక్కువగా ఉంది. ఎలర్జీ తీవ్రతను తగ్గించాలంటే ఆచితూచి తినటం అవసరం.

మితాహారం: ఏ పదార్థాన్నయినా మితంగానే తినాలి. ఒకే పదార్థాన్ని అదేపనిగా తింటే వికటిస్తుంది. ఆహారం అనేది ఔషధం కాబట్టి మోతాదెరిగి తీసుకోవాలి.

ఆద్యం: ఆద్యం అంటే అన్ని పోషకాలూ కలిగి ఆరురుచులతో కూడిన రాజభోజనం అని!

ఆయుర్వేదం వివిధ ఆహార ద్రవ్యాలలోని పోషకాలను వాటికి గల రుచులను బట్టి నిర్ణయిస్తుంది. మనం తినే మొత్తం అన్నంలో తీపి, పులుపు, ఉప్పు, కారం, వగరు, చేదు ఈ ఆరు రుచులూ ఉండేలా చూసుకుంటే అది 'ఆద్యం'.

రతన్ టాటా వారసుడిగా నోయల్ టాటా

టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎంపిక

- వెంటనే అమల్లోకి వచ్చిన నియామకం
- రతన్ టాటా సవతి సోదరుడే నోయల్
- నలభై ఏళ్లకుపైగా టాటా గ్రూప్‌తో అనుబంధం



ముంబై: టాటా గ్రూప్‌లో వారసత్వ పగ్గాల బదిలీ ప్రశాంతంగా జరుగుతోంది. టాటా ట్రస్ట్స్ కొత్త చైర్మన్‌గా రతన్ టాటా సవతి సోదరుడు నోయల్ టాటా (67) నియమితులయ్యారు. ముంబైలో శుక్రవారం జరిగిన టాటా ట్రస్ట్స్ ట్రస్టీల సమావేశం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ట్రస్టులకు టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ ఈక్విటీలో 66 శాతం వాటా ఉంది. దాదాపు ఈ ట్రస్టులన్నిటిలో నోయల్ టాటా ఇప్పటికే ట్రస్టీగా ఉన్నారు. కొత్త చైర్మన్‌గా నోయల్ టాటా నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని టాటా ట్రస్ట్స్ ఒక ప్రకటనలో తెలిపింది. 'రతన్ టాటా, టాటా గ్రూప్ వ్యవస్థాపకుల వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ఎదురు చూస్తున్నా' అంటూ ఈ ప్రకటన వెలువడిన వెంటనే నోయల్ టాటా ట్వీట్ చేశారు.

2012లోనే తెరపైకి పేరు

ప్రచారానికి దూరంగా ఉండే నోయల్ టాటా పేరు నిజానికి 2012లోనే రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్ చైర్మన్‌గా తెరపైకి వచ్చింది. అయితే అప్పట్లో ఆయన తన బావమరిది సైరస్ మిస్త్రీకి ఈ పదవి కట్టబెట్టేందుకు వీలుగా ఆ పదవిపై పెద్దగా ఆసక్తి చూపలేదంటారు. ఇప్పుడు రతన్ టాటా, సైరస్ మిస్త్రీ ఇద్దరూ లేకపోవడంతో ఇక టాటా గ్రూప్ సారథ్యం స్వీకరించేందుకు నోయల్ టాటా కాదనలేదని సమాచారం.

టాటాల మనిషే

రతన్ టాటా సవతి సోదరుడైన నోయల్ టాటాకు.. టాటా గ్రూప్‌తో నలభై ఏళ్లకుపైగా అనుబంధం ఉంది. టాటా గ్రూప్ రిటైల్ కంపెనీ 'ట్రెంట్' బహుముఖ విస్తరణలో నోయల్ టాటాది కీలక పాత్ర. 1998లో ఒక స్టోర్‌తో ప్రారంభించి వివిధ ఫార్మాట్లలో ఆ సంస్థను 700కుపైగా స్టోర్లకు విస్తరించారు. వెస్ట్‌సైడ్, జుడియో, క్రోమాతో పాటు ఇటీవల టాటాల గూటికి చేరిన బిగ్ బాస్కెట్ వంటి కంపెనీలన్నీ ట్రెంట్ గొడుకు కిందే పనిచేస్తాయి. లిస్టెడ్ కంపెనీ అయిన ట్రెంట్ ప్రస్తుత మార్కెట్ క్యాప్ రూ.1.81 లక్షల కోట్ల వరకు ఉంది. ఇదిగాక టాటా గ్రూప్ కంపెనీలైన వోల్టాస్, టాటా ఇంటర్నేషనల్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ వంటి అనేక టాటా గ్రూప్ కంపెనీలకూ నోయల్ చైర్మన్‌గా ఉన్నారు. వీటికి తోడు టాటా స్టీల్, టైటాన్ కంపెనీలకు వైస్ చైర్మన్‌గానూ నోయల్ టాటా వ్యవహరిస్తున్నారు.

కుటుంబ నేపథ్యం

నావెల్ హెచ్ టాటా.. నోయల్ టాటా తండ్రి. తల్లి సిమోన్ హెచ్ టాటా స్విట్జర్లాండ్‌కు చెందిన వ్యాపారవేత్త. సిమోన్ హెచ్ టాటా కంటే ముందే నావెల్ హెచ్ టాటా రతన్ టాటా తల్లి సూనూ కమిశారియట్‌ను వివాహం చేసుకున్నారు. ఆ పెళ్లి ద్వారా నావెల్ హెచ్ టాటాకు రతన్, జిమ్మీ జన్మించారు. ఈ ముగ్గురు అన్నదమ్ముల్లో నోయల్ టాటా మాత్రమే వివాహితుడు. రతన్ టాటా, జిమ్మీ టాటా అవివాహితులు. నోయల్ టాటా భార్య ఆలూ మిస్త్రీ.. రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్ పగ్గాలు చేపట్టిన సైరస్ మిస్త్రీకి స్వయానా సోదరి. షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ అధినేత పల్లోంజీ మిస్త్రీ కుమార్తె.

షాపూర్జీ పల్లోంజీ కుటుంబానికి టాటా సన్స్‌లో 18.4 శాతం వాటా ఉన్న సంగతి తెలిసిందే. అంతేకాదు టాటా సన్స్‌లో షాపూర్జీ పల్లోంజీ కుటుంబం అతిపెద్ద ప్రైవేట్ వాటాదారుగా ఉంది. నోయల్ టాటా-ఆలూ మిస్త్రీ దంపతులకు లీ, మాయ అనే కుమార్తెలతో పాటు నెవిల్లే అనే ఒక కుమారుడు ఉన్నారు. ఇందులో లీ టాటా.. ప్రస్తుతం తాజ్ హోటల్స్‌ను నిర్వహించే ది ఇండియన్ హోటల్స్ వైస్ ప్రెసిడెంట్‌గా, మాయా టాటా క్యాపిటల్ కంపెనీలో ఉన్నత స్థానాల్లో పని చేస్తున్నారు. కుమారుడు నెవిల్లే కూడా ట్రెంట్, స్టార్ బజార్ సారథ్య బాధ్యతలు చూసుకుంటున్నారు.

ఆదాయ పన్ను వసూళ్లలో 18 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: ఆదాయ పన్ను (ఐటీ) నికర వసూళ్లు అక్టోబరు 10వ తేదీ నాటికి 18.3 శాతం పెరిగి రూ.11.25 లక్షల కోట్లకు చేరాయి. అందులో వ్యక్తిగత ఐటీ వసూళ్లు రూ.5.98 లక్షల కోట్లు కాగా కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.4.94 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇవికాకుండా సెక్యూరిటీ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) రూపంలో రూ.30,630 కోట్లు, ఇతర పన్నులు రూ.2150 కోట్లు ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన పన్ను వసూలు మొత్తం రూ.9.51 లక్షల కోట్లు. కాగా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అక్టోబరు 10వ తేదీ మధ్య కాలంలో పన్ను రిఫండ్స్ మొత్తం రూ.2.31 లక్షల కోట్లుంది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే ఇది 46 శాతం అధికం. స్థూల ప్రాతిపదికన ప్రత్యక్ష పన్ను వసూళ్లు 22.3 శాతం పెరిగి రూ.13.57 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇందులో వ్యక్తిగత ఐటీ వసూలు రూ.7.13 లక్షల కోట్లు కాగా కార్పొరేట్ పన్ను వసూలు రూ.6.11 లక్షల కోట్లుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల రూపంలో మొత్తం రూ.22.07 లక్షల కోట్లు వసూలు చేయాలన్నది ప్రభుత్వం బడ్జెట్లో నిర్దేశించిన లక్ష్యం.

తగ్గిన ఫారెక్స్ నిల్వలు

న్యూఢిల్లీ: విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు అక్టోబరు 4తో ముగిసిన వారంలో 370.9 కోట్ల డాలర్ల మేరకు తగ్గి 70,117.60 వద్ద స్థిరపడ్డాయని ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి. అంతకు ముందు వారంలో ఇవి చారిత్రక గరిష్ఠ స్థాయి 70,488.50 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. ఇదే వారంలో బంగారం నిల్వలు 4 కోట్ల డాలర్ల మేరకు దిగజారి 6,575.6 కోట్ల డాలర్ల వద్ద స్థిరపడ్డాయి.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	77,400 ▲	70,950 ▲	1,02,000 ▲
ముంబై	75,623 ▲	69,271 ▲	89,963 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

12వ తేదీ

హైదరాబాద్	510	విజయవాడ	525
వరంగల్	512	గోదావరి	525
చిత్తూరు	538	విశాఖపట్నం	525
		దజను గుడ్లు రూ.	78

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	114	విజయవాడ	125
వరంగల్	114	గుంటూరు	125
కరీంనగర్	114	ఒంగోలు	125
మహబూబ్‌నగర్	114	చిత్తూరు	126
కర్నూలు	114	నెల్లూరు	126
విశాఖపట్నం	120	అనంతపురం	126
గోదావరి	125		

పారిశ్రామికం నేలచూపు

న్యూఢిల్లీ: సుమారు రెండు సంవత్సరాల అనంతరం దేశంలో పారిశ్రామికోత్పత్తి ఆగస్టు నెలలో తొలిసారిగా ప్రతికూల వృద్ధిలో ప్రవేశించింది. మైనింగ్, విద్యుదుత్పత్తి రంగాల ఉత్పత్తి క్షీణత కారణంగా పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) గత ఏడాది ఆగస్టుతో పోల్చితే మైనస్ 0.1 శాతానికి దిగజారింది. జూలై నెల పారిశ్రామికోత్పత్తి వృద్ధి రేటును కూడా 4.8 శాతం నుంచి 4.7 శాతానికి కుదించారు. గత ఏడాది ఆగస్టులో ఐఐపీ వృద్ధి రేటు 10.9 శాతం ఉండగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-ఆగస్టు నెలల మధ్య కాలంలో ఐఐపీ వృద్ధి రేటు 4.2 శాతానికి పరిమితమైంది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 6.2 శాతంగా ఉంది. ఈ ఆగస్టులో మైనింగ్ రంగం మైనస్ 4.3 శాతం, తయారీ రంగం 0.1 శాతం, విద్యుత్ రంగం మైనస్ 3.7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2022 అక్టోబరులో నమోదైన 4.1 శాతం ప్రతికూల వృద్ధి తర్వాత ఐఐపీ నెగిటివ్ జోన్‌లోకి రావడం ఇదే ప్రథమం.

అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లో మార్కెట్

ముంబై: పారిశ్రామికోత్పత్తి గణాంకాలు వెలువడడానికి ముందు ఇన్వెస్టర్లలో నెలకొన్న అప్రమత్తత, అమ్మకాల ఒత్తిడి ప్రభావంతో శుక్రవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. కొద్ది రోజులుగా విదేశీ నిధులు తరలిపోతూ ఉండడం, రూపాయి బలహీనత, ప్రపంచ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇన్వెస్టర్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బ్యాంకింగ్, యుటిలిటీ, ఫైనాన్షియల్ విభాగాల షేర్లలో ఇన్వెస్టర్లు అమ్మకాలు సాగించారు. అయితే మెటల్ విభాగం షేర్లలో జోరుగా కొనుగోళ్లు సాగడంతో నష్టాలు కొంత మేరకు పరిమితం అయ్యాయి. మొత్తం మీద ఆటుపోట్లతో సాగిన పయనంలో సెన్సెక్స్ 230.05 పాయింట్ల నష్టంతో 81381.36 వద్ద ముగియగా నిఫ్టీ 34.20 పాయింట్ల నష్టంతో 24,964.25 వద్ద ముగిసింది. మార్కెట్‌ను ఉత్తేజపరిచే వార్తలేవీ లేకపోవడం వల్ల ట్రేడింగ్ పూర్తిగా సైడ్‌వేస్ ధోరణిలో సాగిందని విశ్లేషకులంటున్నారు.

ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్‌పై సెబీ దర్యాప్తు: ఎస్ఎంఈ విభాగంలోని ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్ షేర్ల లిస్టింగ్‌ను నిలిపివేయాలని బీఎస్ఈని సెబీ ఆదేశించింది. ఐపీఓకు అనుమతి కోరుతూ సమర్పించిన దరఖాస్తులో సంస్థ చేసినట్టు చెబుతున్న తప్పుడు ప్రకటనలపై సవివరమైన దర్యాప్తు చేపట్టాలని సెబీ నిర్ణయించింది. ఈ దర్యాప్తు 30 రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సెబీ గడువు పెట్టింది. ఆ సంస్థ ఐపీఓ ద్వారా సేకరించిన సొమ్మును వడ్డీ ఆర్జించే ఎస్క్రో ఖాతాలో భద్రపరచాలని బీఎస్ఈకి సూచించింది. ఎస్ఎంఈ వేదిక ద్వారా కంపెనీ షేర్ల లిస్టింగ్‌ను బీఎస్ఈ వాయిదా వేసిన 30 రోజుల అనంతరం సెబీ నుంచి ఈ ఆదేశాలు వెలువడ్డాయి. రూ.66-70 ధరల శ్రేణిలో జారీ అయిన ఈ ఐపీఓకి 345 రెట్లు అధిక సబ్‌స్క్రిప్షన్ లభించింది. రూ.45 కోట్లు వసూలు చేయాలన్నది లక్ష్యం కాగా రూ.10,000 కోట్లకు పైబడిన బిడ్లు దాఖలయ్యాయి.

- బర్నర్స్ తయారీ కంపెనీ మయూఖ్ డీల్ ట్రేడ్ లిమిటెడ్.. రైట్స్ ఇష్యూ ద్వారా రూ.49 కోట్లు సమీకరించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కంపెనీ బోర్డు ఆమోదం లభించిందని తెలిపింది. అలాగే రూ.5 ముఖ విలువతో కూడిన ప్రతి షేరును రూ.1 ముఖ విలువతో కూడిన ఐదు షేర్లుగా విభజించేందుకు కూడా బోర్డు ఆమోదం లభించిందని వెల్లడించింది.

ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి

ముంబై: ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం రేటు రోజురోజుకీ కుదేలవుతోంది. శుక్రవారం మరో 12 పైసలు నష్టపోయి రూ.84.10 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం రేటు ఇంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఇదే మొదటిసారి. శుక్రవారం ఉదయం గురువారంతో పోలిస్తే ఒక పైసా నష్టంతో రూ.83.97 వద్ద కొద్దిగా మెరుగ్గానే ప్రారంభమైనా ఇంట్రాడేలో రూ.83.96-84.10 మధ్య ట్రేడైంది. చివరికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.84.10 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న ఎఫ్‌పీఐల అమ్మకాలు, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో మండుతున్న చమురు ధర ఇందుకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

టయోటా కిర్లోస్కర్ కొత్త అర్బన్ క్రూయిజర్ హైరైడర్



బెంగళూరు: టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) మార్కెట్లోకి ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌ను విడుదల చేసింది. ప్రీమియం యాక్సెసరీస్ ప్యాకేజీ, స్మార్ట్‌నెస్, మరింత కంఫర్ట్‌తో దీన్ని తీసుకువచ్చింది. జీ, వీ వేరియంట్స్‌తో హైబ్రిడ్, నియో డ్రైవ్ పవర్‌ట్రెయిన్స్‌తో ఇది అందుబాటులో ఉండనుంది. దేశవ్యాప్తంగా ఉన్న టయోటా డీలర్‌షిప్ కేంద్రాల్లో సమగ్ర ప్యాకేజీతో ఈ అర్బన్ క్రూయిజర్ అందుబాటులో ఉంటుందని టీకేఎం వెల్లడించింది.

- జేఎం ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (జేఎంఎఫ్‌హెచ్‌ఎల్‌ఎల్).. ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. ఇందులో భాగంగా ఏలూరులో కంపెనీ కొత్త శాఖను ప్రారంభించింది. జేఎంఎఫ్‌హెచ్‌ఎల్‌ఎల్‌కు రాష్ట్రంలో ఇది 10వ శాఖ. ఈ కొత్త శాఖ ఏర్పాటుతో దేశవ్యాప్తంగా మొత్తం బ్రాంచీల సంఖ్య 126కి చేరింది.
- ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థ అల్ట్రావయొలెట్.. ఆంధ్రప్రదేశ్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో తొలి యూవీ స్పేస్ స్టేషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ సెంటర్‌లో 10.3 కిలోవాట్ ఎస్ఆర్‌బీ7 లిథియం అయాన్ బ్యాటరీతో కూడిన ఎఫ్77 మాక్ 2 ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ అందుబాటులో ఉంటాయి.
- ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ కంపెనీ వారివో మోటార్ ఇండియా.. బ్యాటరీ స్మార్ట్‌తో జట్టు కట్టింది. ఒప్పందంలో భాగంగా బీ2బీ ఎలక్ట్రిక్ మొబిలిటీ కోసం బ్యాటరీ స్వాపింగ్ టెక్నాలజీని బ్యాటరీ స్మార్ట్ అందించనుంది. వచ్చే ఏడాది చివరి నాటికి బీ2బీ విభాగంలో 20 వేల స్కూటర్లను విక్రయించాలని వారివో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వాహనాలకు అవసరమైన బ్యాటరీ స్వాపింగ్ సేవలను అందించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని వారివో భావిస్తోంది.

నేడు బన్ని ఉత్సవం

- కర్రల సమారానికి సై అంటున్న భక్తులు
- అధికార వర్గాల్లో టెన్షన్ టెన్షన్
- కర్రల నియంత్రణకు ముందస్తు చర్యలు



ఆలూరు/హొళగుంద, అక్టోబరు 11 : ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండల దేవరగట్టు మాళ మల్లేశ్వరస్వామి సన్నిధిలో విజయదశమి రోజున బన్ని ఉత్సవాన్ని జరుపుకుంటారు. ఏటా ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి లక్ష మందికిపైగా భక్తులు ఉత్సవాలను తిలకించేందుకు తరలివస్తారు. ఈ ఉత్సవం పురస్కరించుకుని చుట్టుముట్టు గ్రామాల ప్రజలు ఇనుప రింగులు తొడిగిన కర్రలతో దివిటీలను చేతబట్టి కొండపైకి కాగడాలతో ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తారు. పెద్ద ఎత్తున కర్రల సమరానికి పాల్పడతారు. దేవరగట్టు పైభాగాన కూర్మావతారం (తాబేలు) రూపంలో స్వామివారు కొలువై ఉన్నారు.

బన్ని ఉత్సవంలో కర్రల సమరం

విజయ దశమి రోజు మాళ మల్లేశ్వర స్వామి జైత్రయాత్ర సందర్భంగా రాత్రి 12గంటల సమయంలో నెరణికి గ్రామం పూజారి ఇంటి నుండి విగ్రహమూర్తులు మేళతాళాలతో నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట, ఎల్లార్తి గ్రామాల ప్రజలు కలిసికట్టుగా వచ్చి పాల బాస చేసి దేవరగట్టు ఉత్సవాలు ప్రారంభిస్తారు. 800 అడుగుల ఎత్తున ఉన్న దేవరగట్టు మీద శ్రీ మాళ మల్లేశ్వరస్వాముల బన్ని ఉత్సవాలు ఈనెల 7న కంకణధారణతో ఆరంభమయ్యాయి. శనివారం విజయదశమి రోజు స్వామివారి కళ్యాణం, జైత్రయాత్ర, రక్షపడి (రక్త తర్పణం చేయుట) మీదుగా శమీ వృక్షం చేరడం, శమి పూజ, 13న ఆదివారం ఉదయం నెరణికి గ్రామ ఆలయ పూజారిచే దైవవాణి, 14న సోమవారం ఉదయం నెరణికి గ్రామ పురోహితులచే స్వామి వారికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బండారు అర్చన, సాయంకాలం 4గంటలకు రథోత్సవం జరుగుతాయి. 15న మంగళవారం ఉదయం గొరవయ్య ఆటలు, ఇనుప గొలుసు తెంపుట, సాయంకాలం వసంతోత్సవం, సాయంత్రం 4గంటలకు కంకణ విసర్జన, 16న మాళ మల్లేశ్వర స్వాములు నెరణికి గ్రామం చేరడంతో బన్ని ఉత్సవాలు ముగుస్తాయి.

ఉత్సవాలకు భారీ బందోబస్తు

దేవరగట్టు ఉత్సవాల్లో కర్రల సమరంలో హింసను నియంత్రించేందుకు కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ బిందు మాధవ్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, డీఎస్పీ వెంకట రామయ్య ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బన్ని ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 800 మంది పోలీసులతో భారీ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ సింధు మాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడుగురు డీఎస్పీలు, 42మంది సీఐలు, 54 మంది ఎస్సైలు, 112 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 362 మంది కానిస్టేబుళ్లు, 50 మంది స్పెషల్ పార్టీ పోలీసులు, 3 ప్లటూన్ల ఏఆర్ పోలీసులు, 95 మంది హోంగార్డులు బన్ని ఉత్సవం బందోబస్తు విధుల్లో పాల్గొంటారని తెలిపారు. 100 నైట్ విజన్ సీసీ కెమెరాలు, 700 ఎస్ఈడీ లైట్లు, 5 డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచామన్నారు. అలాగే దేవరగట్టు పరిసర గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి 148 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. 4 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ మద్యం, నాటుసారా కట్టడికి గట్టి చర్యలు తీసుకున్నామన్నారు. దేవరగట్టు పరిసర గ్రామాల్లో ప్రధాన రహదారుల్లోనే కాకుండా చిన్న చిన్న దారుల్లోనూ బందోబస్తులు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీ చేస్తున్నామన్నారు. ఉత్సవంలో ఫైర్ సిబ్బంది, వైద్యసిబ్బంది, అంబులెన్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు.

ముగిసిన మద్యం దరఖాస్తు ప్రక్రియ

- కర్నూలులో 31 దుకాణాలకు 1,433 దరఖాస్తులు
- ప్రభుత్వానికి రూ.60.26 కోట్ల ఆదాయం

కర్నూలు(అర్బన్), అక్టోబరు 11: మద్యం దుకాణాల దరఖాస్తు ప్రక్రియ శనివారం రాత్రి 7 గంటలతో గడువు ముగిసింది. జిల్లాలోని ఏడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గడువు ముగిసే సమయానికి దరఖాస్తుదారులు బారులు తీరి కనిపించారు. కర్నూలు ఎక్సైజ్ స్టేషన్‌కు 31 మద్యం దుకాణాలు ఉండగా మొత్తం 1433 దరఖాస్తులు వచ్చాయి. అందులో చివరి రోజు 469 దరఖాస్తులు రావడం విశేషం. దరఖాస్తుల రుసుం డీడీల రూపంలో తీసుకుని ఎంట్రీ పాస్ రాత్రి 12 గంటల వరకు కొనసాగింది. వీటి వివరాలను కమిషనర్ కార్యాలయం ప్రకటించే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ఈ క్రమంలో ఎక్సైజ్ శాఖ అంచనా మేరకు ఆదాయం సమకూరింది. మద్యం దుకాణాల ద్వారా జిల్లాకు రూ.60.26 కోట్ల ఆదాయం దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి సమకూరింది. ఇందులో కర్నూలు నుంచి 1433, కోడుమూరు 508, ఆదోని 247, ఆలూరు 186, ఎమ్మిగనూరు 296, కోసిగి 53, పత్తికొండ నుంచి 296 దరఖాస్తులు వచ్చాయి. మొదటి నుంచి జిల్లాలో దరఖాస్తులు వేసుకునేందుకు తెలంగాణ, కర్ణాటకతోపాటు ఇతర జిల్లాలకు చెందిన పలువురు మద్యం వ్యాపారులు దరఖాస్తు చేసుకున్నారు. లక్కీడిప్ ప్రక్రియ కోసం జిల్లా పరిషత్ వేదికగా ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 14న డిప్ ప్రక్రియను పూర్తి చేసి 16 మద్యం దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

కివీస్‌తో టెస్టులకు రోహిత్ సేన ఇదే..

రిజర్వ్ ఆటగాడిగా నితీశ్



ముంబై: స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరగనున్న మూడు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలోని ఈ జట్టుకు బుమ్రాను వైస్‌కెప్టెన్‌గా నియమించారు. ఈనెల 16న బెంగళూరులో జరిగే తొలి టెస్టుతో ఈ సిరీస్ ఆరంభమవనుంది.

జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్),బుమ్రా (వైస్ కెప్టెన్)యశస్వీ జైస్వాల్, శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్‌కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్‌దీప్; **రిజర్వ్ ప్లేయర్లు:** నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ

ఆస్ట్రేలియా హ్యాట్రిక్

9 వికెట్లతో పాకిస్థాన్‌పై గెలుపు
మహిళల టీ20 వరల్డ్ కప్

దుబాయ్: డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా టీ20 వరల్డ్ కప్‌లో వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ కొట్టింది. శుక్రవారం జరిగిన గ్రూప్ 'ఎ' మ్యాచ్‌లో తొమ్మిది వికెట్లతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. తద్వారా గ్రూప్ టాపర్ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోవడంతో సెమీఫైనల్ స్థానాన్ని దాదాపు ఖాయం చేసుకుంది. మొదట పాకిస్థాన్ 19.5 ఓవర్లలో 82 పరుగులకే కుప్పకూలింది. అలియా రియాజ్ (26), సిద్రా అమీన్ (12), ఇరామ్ జావెద్ (12) మోస్తరుగా ఆడారు. గార్డెనర్ నాలుగు, సదర్లాండ్, వేరామ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 11 ఓవర్లలో 83/1 స్కోరుతో ఛేదించింది. కెప్టెన్ హీలీ (37 రిటైర్డ్ హర్ట్), ఎలీస్ పెర్రీ (22 నాటౌట్) మెరిశారు. గార్డెనర్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఆదివారం జరిగే తదుపరి మ్యాచ్‌లో భారత్‌ను ఆస్ట్రేలియా ఢీకొననుంది.

సంక్షిప్తస్కోర్లు: పాకిస్థాన్: 19.5 ఓవర్లలో 82 ఆలౌట్ (అలియా రియాజ్ 26, సిద్రా అమిన్ 12, ఇరామ్ జావెద్ 12, గార్డెనర్ 4/21, సదర్లాండ్ 2/15, వేరామ్ 2/16); **ఆస్ట్రేలియా:** 11 ఓవర్లలో 83/1 (హీలీ 37 రిటైర్డ్ హర్ట్, ఎలీస్ పెర్రీ 22 నాటౌట్, గార్డెనర్ 7 నాటౌట్, సాదియా ఇక్బాల్ 1/17).

దేవర 2లో రణ్‌బీర్, రణ్‌వీర్?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రం ఇటీవలే విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న 'దేవర 2' చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'దేవర' చిత్రంలో విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్, కథానాయికగా జాన్వీకపూర్ నటించారు. వీరితో పాటు రెండో భాగంలో మరికొందరు బాలీవుడ్ తారలు భాగమవనున్నారని ఆయన చెప్పారు. 'దేవర 2'లో కొన్ని అతిథి పాత్రలు ఉన్నాయి. అవి కథలో చాలా కీలకంగా ఉంటాయి. రణ్‌వీర్‌సింగ్, రణ్‌బీర్‌కపూర్ లాంటి బాలీవుడ్ స్టార్స్ ఆ పాత్రల్లో నటిస్తే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. జరుగుతుందో లేదో తెలియదు కాబట్టి ఇప్పుడే దీని గురించి నేను ఎక్కువ మాట్లాడకూడదు. కొంతమంది తెలుగు, తమిళ హీరోలు అయినా ఆ పాత్రలు పోషిస్తే బావుంటుంది. వారి పేర్లు చెబితే ఇప్పటి నుంచే ఊహాగానాలు మొదలవుతాయి కాబట్టి చెప్పడం లేదు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాం' అన్నారు.



వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లో సందడి నెలకొంది. శుక్రవారం వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి ఈ మూవీ సెట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో కలసి వెంకటేశ్, అనిల్ రావిపూడి, మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేశ్ దిగిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

రాజకీయాల్లోకి సాయాజీ షిండే



వెండితెరపై విలన్, కమెడియన్ పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠా నటుడు సాయాజీషిండే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఆయన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లో చేరారు. అజిత్‌పవార్ స్వయంగా కండువా కప్పి సాయాజీ షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. అజిత్‌పవార్ పనితీరు నచ్చి ఎన్సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు షిండే తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ తరఫున ప్రచారం చేయడంతో పాటు సాయాజీ షిండే ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారని సమాచారం.

రేసర్‌గా నిఖిల్



సుధీర్ వర్మ దర్శకత్వంలో నిఖిల్ సిద్ధార్థ్, రుక్మిణీ వసంత్ జంటగా నటిస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తునారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో నిఖిల్ రిషి అనే పాత్రలో రేసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. హర్ష చెముడు, దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎడిటర్: నవీన్ నూలి, సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ప్రసాద్.

మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నా



బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్‌ను కథానాయిక రష్మిక మందన్న పొగడ్తలతో ముంచెత్తారు. శుక్రవారం అలియా నటించిన 'జిగ్రా' చిత్రం విడుదలైంది. ప్రత్యేక ప్రదర్శనకు రష్మిక హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అలియా కథల ఎంపిక అద్భుతంగా ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో రష్మిక మెచ్చుకున్నారు. 'అలియా నువ్వు మాకు దొరకడం ఓ వరం. నటిగా నీలోని ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇలానే మరెన్నో గొప్ప చిత్రాల్లో ప్రేక్షకులను అలరించాలి' అని ఆకాంక్షించారు.

గొప్ప చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుంది



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షీ చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 31 సినిమా విడుదలవుతోంది. శుక్రవారం ఈ చిత్ర దర్శకుడు, నిర్మాత మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "త్వరలోనే సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నాం. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఈ మధ్య కాలంలో తెరకెక్కిన గొప్ప చిత్రాలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. విజయంపై పూర్తి ధీమాతో ఉన్నాం" అని చెప్పారు. "ఇది 1980-90ల కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని రాసుకున్న కల్పిత కథ. ఇప్పటిదాకా నేను తీసిన సినిమాల్లో ఇది ప్రత్యేక చిత్రంగా నిలుస్తుంది. సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది" అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd.Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 1/1 & 1/2, Near Indus High School,Gooty Road, Pandipadu Grama Panchayati, Kurnool - 518 002 , Editor : K. Srinivas, Phone No: 233939, RNI No: APTEL/2004/11739, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


కోట్ల రాఘవేంద్రరెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు

డోన్, అక్టోబరు 11: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని డోన్ నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు కోట్ల రాఘవేంద్రరెడ్డి అన్నారు. దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని పాతబస్టాండులో దుర్గాదేవి విగ్రహానికి కోట్ల రాఘవేంద్రరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఓబులాపురం శేషిరెడ్డి, ఆలేబాదు పరమేశ్, ఓంప్రకాశ్, బీజేపీ డోన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్డె మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో హోమం


రుద్రవరంలో హోమం చేస్తున్న రుత్వికులు

రుద్రవరం, అక్టోబరు 11 : రుద్రవరం కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం రుత్వికులు శేషఫణిశర్మ, విశ్వనాథశర్మ, వారణాసి గోపిశర్మ, జగన్ మోహన్ శర్మ ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. గణపతిపూజ పుణ్యాహవాచనం, మహన్యాస పూర్వక, ఏకవార రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, లలిత సహస్రనామం, కుంకుమార్చన, లక్ష్మీగణపతిహోమం, పూర్ణాహుతితో కన్యకాపరమేశ్వరికి మహా మంగళ హారతిగావించారు. అమ్మవారు అగ్నిగుండం ప్రవేశం చేశారు. ఆర్యవైశ్యులు హోమాల్లో పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

డోన్(రూరల్), అక్టోబరు 11: పట్టణంలోని కొండపేటలో వెలసిన రేణుకా ఎల్లమాంబేశ్వరి ఆలయంలో విశేష పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా 9వరోజు అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కొండపేటకు చెందిన శేషన్న గౌడు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

అమ్మవారికి పట్టువస్త్రాలు, బోనాల సమర్పణ


హరివరంలో అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు

ఉయ్యాలవాడ, అక్టోబరు 11: మండలంలోని హరివరం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చెందిన పల్లె మహేశ్వరరెడ్డి, కాకర్ల ప్రసాద్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు, బోనాలు సమర్పించారు. అర్చకుడు రమేష్‌శర్మ అమ్మవారికి అభిషేకం చేసి ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.

డోన్ పట్టణంలో కార్డెన్ సెర్చ్

నంద్యాల క్రైం, అక్టోబరు 11 : నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో డీఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. పట్టణ పోలీస్ అధికారులతోపాటు క్యూఆర్టీ సిబ్బంది, స్థానిక పోలీసులు బృందాలుగా ఏర్పడి డోన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఎలాంటి ధ్రువపత్రాల్లేని 40ద్విచక్రవాహనాలు, మూడు కార్లు స్వాధీనం చేసుకున్నారు. కార్డన్‌సెర్చ్ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతుందని డీఎస్పీ తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్పీతోపాటు ఇన్‌స్పెక్టర్లు ఇంతియాజ్‌బాషా, రాకేష్, క్యూఆర్టీ సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

మహిషాసురమర్దిని అలంకరణలో అమ్మవారు

- అమ్మవార్లకు భక్తుల పూజలు


ప్యాపిలి: మహిశాసుర మర్దిని అలంకారం


శిరివెళ్లలో..


ఉయ్యాలవాడ: ఇంజేడు గ్రామంలో..


డోన్ పాతబస్టాండులో

శిరివెళ్ల, అక్టోబరు 11 : దసరా శరన వరాత్రుల్లో భాగంగా వాసవీ కన్యకాపర మేశ్వరి ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్దిని దేవి అలంకారంలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

ప్యాపిలి: పట్టణంలోని కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో వాసవీమాత మహిషాసురమర్దిని అలంకరణలో దర్శనమిచ్చారు.భక్తులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: మండలంలోని ఇంజేడు గ్రామంలోని చౌడేశ్వరీ అమ్మవారు మహి షాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు.

డోన్(రూరల్): పట్టణంలోని పాతబస్టాండులో కొలువుదీరిన దుర్గామాత మహి షాసుర మర్దిని దేవీ అలంకరణలో దర్శనం ఇచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

బనగానపల్లె : బనగానపల్లె మండలంలోని ప్రముఖ శక్తిక్షేత్రమైన నందవరం శ్రీచౌడేశ్వరీ మాత సిద్ధిధాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే బనగానపల్లె అమ్మవారిశాలలో విజయలక్ష్మి మాత అలంకారంలో వాసవీమాత భక్తులకు దర్శనమిచ్చారు.


చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు, చాగలమర్రి గ్రామాల్లో అమ్మవారు గాయత్రీదేవి, ధనలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

రుద్రవరం : రుద్రవరంలో దేవీనవరాత్ర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కన్యకాపరమేశ్వరి అమ్మవారు వాసవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్యులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

దొర్నిపాడు: మండలంలోని దొర్నిపాడు గ్రామంలో వెలసిన కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొలిమిగుండ్ల: మండలంలోని తిమ్మనాయిని పేటలో వాసవీ మాత శుక్రవారం భవానీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు.


సిద్ధి ధాత్రి అలంకారంలో శ్రీచౌడేశ్వరీమాత


విజయలక్ష్మి మాత అలంకారంలో బనగానపల్లె వాసవీమాత


ముత్యాలపాడులో గాయత్రీదేవి అలంకారం


చాగలమర్రిలో ధనలక్ష్మీదేవి


దొర్నిపాడులో దుర్గాదేవి అలంకారం


కొలిమిగుండ్లలో భవానీ దేవి

ఘనంగా ఆయుధ పూజ

బనగానపల్లె , అక్టోబరు 11: బనగానపల్లె సర్కిల్ పరిధిలోని నందివర్గం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం దుర్గాష్టమి పురస్కరించుకొని శుక్రవారం ఆయుధ పూజా సీఐ మంజునాథ్‌రెడ్డి, నందివర్గం ఎస్ఐ వెంకటసుబ్బయ్యల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బేతంచెర్ల: విజయదశమి దుర్గాష్టమి పురస్కరించుకుని బేతంచెర్ల పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ రమేష్‌బాబు ఆయుధాల పూజను శుక్రవారం చేశారు. కార్యక్రమంలో అర్చకుడు శ్రీనివాస్, పోలీసులు సిబ్బది ఉన్నారు.

ఉయ్యాలవాడ: మండలంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం ఆయుధపూజ చేశారు. స్థానిక సబ్‌స్టేషన్‌లో విద్యుత్ ఏఈ గుర్రప్ప ఆధ్వర్యంలో విద్యుత్ పరికరాలకు పూజలు చేశారు. స్థానిక మండల పోలీసు స్టేషన్‌లో ఆయుధపూజ చేశారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుళ్లు మహ్మద్ రఫీ, కొండయ్య, కానిస్టేబుళ్లు సుబ్బారెడ్డి, సుభాన్ పాల్గొన్నారు.


ఆయుధ పూజలో పాల్గొన్న కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు, పోలీసులు


నందివర్గం పోలీస్‌స్టేషన్ ఆయుధపూజలో పాల్గొన్న సీఐ

ఆళ్లగడ్డ (శిరివెళ్ల): ఆళ్లగడ్డ పట్టణ పోలీసు స్టేషన్‌లో దుర్గాష్టమి సందర్భంగా శుక్రవారం ఆయుధ పూజ నిర్వహించారు. సీఐ చిరంజీవి ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్‌లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ నగిన, సిబ్బంది పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌లో దుర్గాష్టమి పురస్కరించుకొని శుక్రవారం ఆయుధ పూజా కార్యక్రమాన్ని సీఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏఎస్ఐ గోవిందనాయక్ పోలీసులు నరసింహులు, భాస్కర్, మహబూబ్‌వలి, పెద్దయ్య, యశోద, కృష్ణయ్య పాల్గొన్నారు.

అమ్మవారికి 108 వడల దండ


వడల దండ అలంకరణలో అమ్మవారు

సంజామల, అక్టోబరు 11: సంజామల వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో కొలువుదీరిన అమ్మవారిని 108 వడల దండతో అలంకరించారు. ఆర్యవైశ్య మండల మహిళా అధ్యక్షురాలు మేడా సుజాత, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుటుంబ సభ్యులతో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్నారు.

చెన్నకేశవ, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు


చాగలమర్రిలో వాసవీమాతకు పూజలు చేస్తున్న భూమా జగత్ విఖ్యాతరెడ్డి

చాగలమర్రి, అక్టోబరు 11: దసరా ఉత్సవాల్లో భాగంగా చాగలమర్రి గ్రామంలోని చెన్నకేశవ, కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాతరెడ్డి వాసవీమాత, చెన్నకేశవ స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువ, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయాల అధ్యక్షులు వేణు గోపాల్‌రెడ్డి, లక్ష్మణబాబు, అయ్యప్ప ఆలయ అధ్యక్షుడు సుంకు జనర్ధాన్, మం డల కన్వీనర్ నరసింహారెడ్డి, టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌బాషా, బీసీ సెల్ నంద్యాల స్పోక్‌పర్సన్ సల్లానాగరాజు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు, మాజీ జడ్పీటీసీ రామసుబ్బయ్య, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వాసవీ మాతకు లక్ష కుంకుమార్చన

చాగలమర్రి, అక్టోబరు 11: మండలంలోని ముత్యాలపాడు, చాగలమర్రి కన్యకాపరమేశ్వరి ఆలయా ల్లో శుక్రవారం వేద పండితులు, పెద్దశాస్త్రి, రవికుమార్‌శర్మ, జనార్ధన్‌శర్మ, కిషోర్‌శర్మ, మహి ళలు ఆధ్వర్యంలో సామూహికంగా బ్రాహ్మణులచే వైభవంగా వాసవీమాతకు లక్ష కుంకుమార్చన చేశారు. వాసవీమాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ముత్యాలపాడు గ్రామంలో వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన నిర్వహించారు. మద్దూరు గ్రామంలో ప్రసన్న వేంకటేశ్వర స్వామికి వేద పండితుడు కిషోర్‌శర్మ క్షీరాభిషేకాలు, పుష్పాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొలిమిగుండ్ల : మండలంలోని బెలుం గ్రామంలో వెలసిన గంగమ్మ, సత్యమాంబ దేవి ఆలయాల్లో సామూహిక కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మహేష్‌శర్మ, ప్రసాద్ ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.

మద్యం దుకాణాలకు 385 దరఖాస్తులు

డోన్, అక్టోబరు 11: డోన్ నియోజకవర్గంలో శుక్రవారం మద్యం దుకాణాలకు 385 దరఖాస్తులు వచ్చాయి. డోన్ మున్సిపాలిటీలో నాలుగు మద్యం దుకాణాలకు 153 దరఖాస్తులు రాగా, రూరల్‌లో రెండు మద్యం దుకాణాలకు 47 దరఖాస్తులు వచ్చాయి. బేతంచెర్ల మున్సిపాలిటీలో నాలుగు మద్యం దుకాణాలకు 89 దరఖాస్తులు రాగా, రూరల్‌లో మూడు మద్యం దుకాణాలకు 51 దరఖాస్తులు వచ్చాయి. ప్యాపిలి మండలంలో మూడు మద్యం దుకాణాలకు 45 దరఖాస్తులు వచ్చినట్లు డోన్ ఎక్సైజ్ సీఐ వరలక్ష్మి శుక్రవారం తెలిపారు.

బనగానపల్లె ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో..

బనగానపల్లె: బనగానపల్లె ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మూడు మండలాలకు సంబంధించి 12 మద్యం దుకాణాలకు 168 దరఖాస్తులు అందినట్లు ఎక్సైజ్ ఎస్ఐ కరుణాకర్ శుక్రవారం తెలిపారు. ఈనెల 14న నంద్యాల కలెక్టరేట్‌లో డిప్ పద్ధతి ద్వారా మద్యం దుకాణాలు కేటాయించనున్నట్లు తెలిపారు.

క్రీడాభివృద్ధికి ప్రభుత్వం చేయూత


వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌బాషా

చాగలమర్రి, అక్టోబరు 11: గ్రామాలలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోం దని టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్య క్షుడు అన్సర్‌బాషా తెలిపారు. శుక్రవారం చాగలమర్రి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాయలసీమస్థాయి సిద్ధిక్ మెమోరియల్ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రాయలసీమలోని వివిధ ప్రాంతాలకు చెందిన 20 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.10వేలు, రెండో బహుమతి రూ.ఏడు వేలు, మూడవ బహుమతి రూ.ఐదు వేలు నగదు అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ గౌస్‌మోద్దీన్, హెచ్ఎం కోటయ్య, పీడీ దాదాపీర్, టీడీపీ నాయకులు మౌలాలి, అనీఫ్, ఆకుల ఇర్షాద్, మహమ్మద్, ముల్లా షఫి, గఫార్, రాజేష్, అబ్దుల్లా, రఫి, క్రీడాకారులు పాల్గొన్నారు.

చంద్రప్రభ వాహనంపై వేంకటేశ్వర స్వామి


అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

బేతంచెర్ల, అక్టోబరు 11: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో చివరిరోజు శుక్రవారం బైరిపేటలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని చంద్రప్రభ వాహనంపై రాత్రి మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. దేవస్థానం నుంచి గౌరిపేట నీళ్ల ట్యాంకు గాయత్రీ ఎస్టేట్ పట్టణ వీధుల గుండా ఊరేగించారు. మహిళల కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఇవీ సుజాతశర్మ, విశ్వనాథరెడ్డి, శ్రీధర్ రెడ్డి, వీరారెడ్డి, నాగేశ్వరరెడ్డి, సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పట్టణంలోని అమ్మవారిశాలలో వెలసిన వాసవి కన్యకాపరమేశ్వరి చండీ దేవీ అలంకరణలో భక్తులకు శుక్రవారం దర్శనం ఇచ్చారు. మద్దిలేటి స్వామి క్షేత్రంలో వెలసిన మద్దిలేటి స్వామి సహిత మహాలక్ష్మి అమ్మవారు మహిషాసుర మర్ధిని దేవీ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ఈవో, దేవదాయ శాఖ కమిషనర్ రామంజనేయులు ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.

టీడీపీ కార్యాలయంలో రతన్ టాటాకు నివాళి

కొలిమిగుండ్ల, అక్టోబరు 11 : వ్యాపార దిగ్గజం, దయార్థ హృదయుడు, రతన్ టాటాకు స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ మండల నాయకులు కోటపాడు శివరామిరెడ్డి, మందా విజయ్, ఎమ్మార్పీస్ దస్తగిరి, రామ్మోహన్, టైలర్ రాముడు తదితరుల ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి, ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

వైభవంగా చెన్నకేశవ స్వామి పల్లకోత్సవం


చాగలమర్రిలో చెన్నకేశవ ఉత్సవమూర్తుల ఊరేగింపు

చాగలమర్రి, అక్టోబరు 11: చాగలమర్రి గ్రామంలో దసరా నవరాత్రుల్లో భాగంగా శుక్ర వారం శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఉత్సవమూర్తులచే ఆలయ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లకోత్సవం నిర్వహించారు. వేద పండితుడు శ్రీనివాస్‌శర్మ ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం పల్లకితో ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి ఎమ్మెల్యే పరామర్శ


మాజీ ఎంపీపీ సత్యవేణమ్మను పరామర్శిస్తున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే

రుద్రవరం, అక్టోబరు 11 : రుద్రవరం టీడీపీ సీనియర్ నాయకులు పోలా గురుమూర్తి, మాజీ ఎంపీపీ పోలా సత్యవేణమ్మను శుక్రవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరామర్శించారు. మాజీ ఎంపీపీ పోలా సత్యవేణమ్మ అనారోగ్యంతో ఉండడంతో సమాచారం తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం గురుమూర్తితో మాట్లాడి మంచి వైద్య చికిత్స చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. ఏం అవసరం ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి రాజారావు, నాయకులు రంగనాయకులు, చంద్రశేఖర్, ఏరువ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

డెంగీ కేసు నమోదు

చాగలమర్రి, అక్టోబరు 11: చాగలమర్రిలోని తొమ్మిదో వార్డులో ఓ బాలుడికి డెంగీ పాజిటివ్ నమోదైనట్లు ఆళ్లగడ్డ సబ్ యూనిట్ మలేరియా అధికారి శివచంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. డెంగీ లక్షణాలు ఉన్న బాలుడి ఇంటి ముందు, పరిసరాల్లో పైరిత్రం ద్రావణాన్ని పిచికారి చేశారు. ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వివిధ వైద్య పరీక్షలు చేశారు. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ సురేంద్ర, హెచ్‌ఏలు మనోహర్, శేఖర్, ఏఎన్ఎం గార్లెట్, ఆశా వర్కర్లు ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు


ఉత్సవమూర్తులకు హారతి ఇస్తున్న ప్రధాన అర్చకుడు

ఆళ్లగడ్డ(శిరి వెళ్ల), అక్టోబరు 11 : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలన్, మణియార్ సౌమ్య నారాయణన్ ఆధ్వర్యంలో ప్రహ్లాద వరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మండపంలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం, తిరుమంజనం నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలతో పాటు అమృతవల్లి అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమృతవల్లి అమ్మవారిని తిరువీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

'పల్లె పండుగ'ను విజయవంతం చేయాలి

శిరివెళ్ల, అక్టోబరు 11 : మండలంలోని గ్రామాల్లో ఈ నెల 14 నుంచి నిర్వహించనున్న పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప అన్నారు. 14న మహదేవపురం, గుండంపాడు, బోయలకుంట్ల గ్రామాల్లో, 15న చెన్నూరు, కొట్టాలపల్లె, ఇసుకపల్లె, మోత్కులపల్లెలో, 16 శిరివెళ్ల, వెంకటేశ్వరాపురం, కాదరబాదరలో, 17న వీరారెడ్డిపల్లెలో, 18న యర్రగుంట్ల, వెంకటాపురంలో, 19న గాంధీనగరం, రాజనగరంలో, 20న జీనేపల్లెలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఎఫ్‌డీపీటీగా క్రిష్ణమూర్తి నియామకం

రుద్రవరం, అక్టోబరు 11 : నాగార్జునసాగర్ -శ్రీశైలం ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ అధికారిగా క్రిష్ణమూర్తిని నియమిస్తూ రాష్ట్ర ఉన్నత శాఖాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వారంలో శ్రీశైలం ఫీల్డ్ డైరెక్టరు ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు శ్రీశైలం ఎఫ్‌డీపీటీగా కొనసాగిన బీఎన్ఎన్ మూర్తిని రాజమహేంద్రవరం చీఫ్ కన్జర్వేటరుగా బదిలీ చేసినట్లు అధికారులు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు చేరని బియ్యం

రుద్రవరం, అక్టోబరు 11 : మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలకు బియ్యం చేరడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రాలకు చేర్చాలి. రుద్రవరంలోనే రేషన్ దించి వెళ్లడంతో తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామని అంగన్‌వాడీ కార్యకర్తలు వాపోతున్నారు. మూడు నెలల నుంచి ఇలాగే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో 60 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఒకే చోట దించి వెళుతున్నారని, అక్కడికి వెళ్లి మళ్లీ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నామని కార్యకర్తలు వాపోతున్నారు.

లోక కల్యాణార్థం చండీ హోమం


అర్జున్ రెడ్డిని సత్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

బేతంచెర్ల, అక్టోబరు 11: దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని లోక కల్యాణార్థం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 40మంది దంపతులతో గణపతి, నవగ్రహ, రుద్ర సహిత, మహా చండీ హోమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి హాజరై పూజలు చేవారు. అనంతరం అమ్మవారిశాలలో వెలసిన కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు అర్జున్ రెడ్డిని శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఆయన వెంట నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి, ఎంపీపీ నాగభూషణం రెడ్డి, ఆర్యవైశ్య సంఘం పట్టణ కార్యదర్శి బస్సు సుబ్రహ్మణ్యం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలుడిపై లైంగిక దాడి : పోక్సో కేసు నమోదు

డోన్(రూరల్), అక్టోబరు 11: మండలంలోని ఓ గ్రామంలో బాలుడిపై జరిగిన లైంగిక దాడి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలుడిపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్లు గ్రామ సమీపంలోని ఓ ప్రాంతానికి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. లైంగిక దాడులకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుడి తల్లి ఫిర్యాదు మేరకు ముగ్గురు మైనర్లపై పోక్సో కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

అందరికీ దుర్గామాత ఆశీస్సులు ఉండాలి

- నంద్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్



నంద్యాల రూరల్, అక్టోబరు 11: దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్ అన్నారు. విజయదశమిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుకోవాలని, దుర్గామాత ఆశీస్సులకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.